తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 10 ఏప్రిల్ 2025 | పేజీలు-18

## ప్రతి పేదవాడికి సీఎం సహాయనిధిని అందిస్తాం



# పవర్ కోసం ప్రతిపక్షాల పాకులాట



**హైదరాబాద్**

మూడేళ్లలో మేము పవర్ లోకి వస్తున్నాం?. మీ సంగతి చూస్తాం.ఇంకా నాలుగేళ్ల టైముంది. కళ్ళు మూసుకుంటే నాలుగు రోజులగా అయిపోతాయి. మళ్లీ మనమే పవర్ లోకి వస్తాం .రాగానే వాళ్ల తోలు తీస్తాను. ఆ ఎస్ ఐ పేరు గుర్తుపెట్టుకోండి?. మూడేళ్ల తర్వాత పవర్ లోకి రాగానే వాడిచేత మీకు సెల్యూట్ కొట్టిస్తా. తెలుగు రాష్ట్రాల్లో ఈమధ్య బాగా వినబడుతున్న మాటలు ఇవి. ఏపీలో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి, తెలంగాణలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతిరోజు? మూడేళ్లలో పవర్ లోకి వచ్చేస్తాం? రాగానే వాడి సంగతి చూస్తాం. వీడి సంగతి చూస్తాం?. అది కట్టిస్తాం?. ఇది పడగొడతాం అని హామీల మీద హామీలు ఇస్తున్నారు.లో ఉన్న ఈ పొలిటికల్ పార్టీల ధైర్యం ఏమిటో మాత్రం ఎవరికి అర్థం కావటం లేదు. క్యాడర్ లో ఊపు తేవడానికి , నమ్మకం కలిగించడానికి ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారా?.? లేక అధికార - మిగతా2లో

### పంట పండించే ఏ రైతు కూడా నకిలి విత్తనాలతో

# మోసపోకుండా చూడాలి

**ప్రజలలో పోలీస్ వ్యవస్థ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా విధులు నిర్వహించాలి**




**గద్వాల ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

పంట పండించే ఏ రైతు నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్ పై ఉందని,ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలోకి నకిలీ విత్తనాలు రావడం గానీ,వినియోగం కానీ జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.రెండు రోజుల పాటు గౌరవ రాష్ట్ర డీజీపి రాష్ట్రం లోని అన్ని పోలీస్ కమిషనరేట్ ల పోలీస్ అధికారులతో,జిల్లా ఎస్పీ లతో నేరాల పై రివ్యూ సమావేశ నిర్వహించి పలు సూచనలు ఇచ్చిన సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి,ప్రజాలలో పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా చేపట్టాల్సిన విధులు,నేరాల నియంత్రణ,శిక్షల శాతం పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు తదితర - మిగతా2లో

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**

**తిగుల్‌లో జై బాపు..జైభీమ్..జై సంవిధాన్**

**కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం**

**అంబేద్కర్ సాక్షిగా ప్రతిజ్ఞ చేసిన నాయకులు, గ్రామస్తులు**



# పవర్ కోసం ప్రతిపక్షాల పాకులాట

-మొదటిపేజీ తరువాయి

పక్షాన్ని బెదిరించి? మైండ్ గేమ్ ఆడుతున్నారా అన్నది జనంలో చర్చ నడుస్తోంది. ప్రభుత్వం చేస్తున్నది తప్పు అని అనిపిస్తే ఆ తప్పుని అడ్డుకోవడంపై విపక్షాలు దృష్టిపెట్టడం లేదు. మేము వచ్చాక అలా చేస్తాం, ఇలా చేస్తాం అని బెదిరించడం చాలా మామూలు అయిపోయింది. అంటే మూడేళ్ల తర్వాత వీళ్ళు వస్తే మళ్లీ పగ ప్రతీకారాలు కొనసాగుతాయన్నమాట.ఇప్పుడు వాళ్ళని వీళ్ళు వేసుకుంటారు. మూడేళ్ల తర్వాత వీళ్లు వాళ్ళని వెంటాడుతారు అన్నమాట. అధికారంలోకి వస్తే ఏం చేస్తాము అన్నది పొలిటికల్ పార్టీలేవి చెప్పడం లేదు. రెండు మూడేళ్లలో మేము అధికారంలోకి వచ్చేస్తున్నాం?. మేము ఆ బుక్ లో రాస్తున్నాం? ఈ బుక్ లో రాస్తున్నాం. రాగానే వాళ్ల సంగతి చూస్తాం. తెలుగు రాష్ట్రాల్లో అన్ని పార్టీలు ఒక రౌడీ గ్యాంగ్ లాగా తయారయ్యాయి. అసలు వీళ్ళ కాన్ఫిడెన్స్ ఏంటో అర్థం కాదు. ముఖ్యంగా ఏపీలో జగన్మోహన్ రెడ్డి కొత్త ప్రభుత్వం ఏర్పడిన ఆరో నెలలోనే మొదలుపెట్టేశారు. నెక్స్ట్ మనమే అధికారంలోకి వస్తాం. రాగానే వాళ్ల సంగతి చూస్తాం. ప్రభుత్వానికి నాలుగున్నర సంవత్సరాలు సమయం ఉంది.164 సీట్లు ప్రభుత్వానికి ఉన్నాయి. నాలుగేళ్ల తర్వాత ఏం జరుగుతుందో ఎవడికి ఏం తెలియదు. అసలు ప్రభుత్వం ఏర్పడి ఇంకా 9 నెలలు మాత్రమే అయింది. కానీ జగన్మోహన్ రెడ్డి అప్పుడే తొందరపడి పోతున్నాడు. నాలుగేళ్లలో మనమే అధికారంలోకి రాబోతున్నాం రాగానే?. వాడి సంగతి తెలుస్తాను. వీడి సంగతి తెలుస్తాను అని హెచ్చరిస్తూ ఉంటారు. ముఖ్యంగా పోలీసు అధికారుల్ని?. జగన్ పేరు పెట్టి మరి ఓ వీధి రౌడీలాగా వార్నింగ్ ఇస్తూ ఉంటారు.సరే కార్యకర్తలకు కాన్ఫిడెన్స్ నింపడానికి?. మనం అధికారంలోకి రాబో తున్నాం ధైర్యంగా ఉండండి అని చెప్పొచ్చు. ప్రభుత్వాలు నిన్ను గాక మొన్న ఏర్పడ్డాయి. ఆంధ్రాలో గట్టిగా 9 నెలలు అవ్వలేదు.అప్పుడే జగన్ 2029 లో నేనే అధికారంలోకి వస్తానని పాట పాడుతున్నాడు. ఆయనకు అంత తొందర ఎందుకో అర్థం కాదు. అధికారం లేకుండా ఉండలేకపోతున్నాడా? లేక నిత్యం భ్రమల్లో?. ఊహల్లో బతుకుతున్నాడఇక తెలంగాణ విషయానికొస్తే బి ఆర్ ఎస్ అంచనాలకు మించి ఓవర్ కాన్ఫిడెన్స్ తో ఉంది. రేవంత్ సర్కార్ వైఫల్యాలు బి ఆర్ఎస్ లో విశ్వాసాన్ని నింపేసేయ్. ఎన్నికలకు ఇంకా మూడున్నర సంవత్సరాలు సమయం ఉంది. అయినా సరే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆగలేకపోతున్నారు. అసలు రేపు ఎల్లుండో ఎన్నికలు జరిగిపోతున్నట్టతాము తిరిగి అధికార పీఠాల్లోకి ఎక్కి కూర్చున్నట్లు వీరావేశంతో హామీలు ఇస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పక్కనే ఉన్న 400 ఎకరాల ప్రభుత్వ స్థలం విషయంలో ఒక పక్క ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం వివరణ ఇస్తుండగానే?. మరోవైపు కేటీఆర్ కాంగ్రెస్ ఏం మాయ చేసినా సరే అక్కడ స్థలాలు ఎవరూ కొనవద్దు. మరో మూడు ఏళ్లలో మన ప్రభుత్వం వస్తుంది? ఆ స్థలాన్ని మేము వెనక్కి లాక్కుంటాం అని హెచ్చరిస్తారు. ఆ 400 ఎకరాలు మన ప్రభుత్వం ఎకో పార్క్ కట్టిస్తుంది హామీ ఇచ్చేస్తారు.ఆంధ్ర, తెలంగాణలో ప్రతిపక్షాల ధైర్యం ఏంటో అర్థం కాదు. గతంలో ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాము. ముఖ్యమంత్రిగా పని చేసాము. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాము. మర్యాదగా మాట్లాడాలి. అన్న ధ్యాస ఏ కొసానా లేదు. మూడేళ్లలో మేం అధికారంలోకి వస్తున్నాము. నాలుగేళ్లలో పవర్ లోకి వస్తాము. వాడి తోలు తీస్తాము. వీడు తోలు తీస్తాము. ఆ బుక్ లో రాస్తున్నాము? ఈ బుక్ లో ఎక్కిస్తున్నాము?. ఇలా ఒక రౌడీ గ్యాంగులు తరహాలో హెచ్చరికలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతీకార రాజకీయాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుంది.దీనికి ప్రధాన కారణం ఏ ప్రభుత్వమైనా ఐదేళ్లకు మించి ఉన్నదని అందరి నమ్మకం. వేలకోట్ల రూపాయలు అప్పులు తెచ్చి? సంక్షేమ పథకాల అమలు చేస్తూ?. ప్రజలను సంతృప్తి పరచలేక కచ్చితంగా ప్రభుత్వంలో ఉన్న ఏ పార్టీ అయినా ఐదేళ్లకు ఓడిపోక తప్పదు?. కనుక జనం ప్రచారం న్యాయంగా మళ్ళీ మనకే ఓటేస్తారు?. అందుకే అధికారం మనకు వచ్చేస్తుంది అనే ధీమాతో?. ఓడిపోయిన మరుసటి రోజు నుంచే సిగ్గు ఎగ్గు లేకుండా మళ్లీ మనదే అధికారం అని చెప్పు తిరుగుతుంటాయి పార్టీలు. అసలు ప్రజలు మనల్ని ఎందుకు ఓడించారు?. వేరే వాళ్ళకి ఎందుకు అధికారమిచ్చారు అన్న సమీక్ష చేయకుండా? ప్రభుత్వాలకి ఏడాది నిండకుండానే వీళ్లు వచ్చే ఎన్నికల్లో మాదే అధికారంలో ప్రకటనలు చేస్తున్నారు.

## పంట పండించే ఏ రైతు కూడా నకిలి విత్తనాలతో మోసపోకుండా చూడాలి

-మొదటిపేజీ తరువాయి

అంశాలపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,రాబోయే వర్ష కాలం ను దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ జిల్లా లోకి రావడం గాని, జిల్లా నుండి రవాణా కానీ జరగకుండా పూర్తీగా నియంత్రించాలని,అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని,అవసరం ఐతే పిడి యాక్ట్ క్రింద కేసులు నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఆరుగాలం శ్రమించి పంటలను పండించే రైతన్న నకిలీ సీడ్స్ తో మోసపోకుండా చూడాలని,ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేసి నిఘాతో పాటు తనిఖీలు నిర్వహించాలని,నకిలీ సీడ్స్ పై ప్రజలను చైతన్యం చెయ్యాలని అన్నారు.ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ,వచ్చిన పిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని,ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెరిగేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని, ట్రయాల్స్ సమయంలో ఉన్నతాధికారులు మానిటర్ చెయ్యాలని,అలాగే టెక్నాలజీ వినియోగం ను,పోలీస్ మాన్ పవర్ ను మాక్సిమం ఉపయోగించుకోవాలని అన్నారు.రైటర్స్,సి సి టి ఎన్ ఎస్,రిసెప్షన్, సి డి ఓ కు వర్టికల్ వారిగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు.ఆర్గనైజ్డ్ క్రైమ్,ప్రాపర్టీ నేరాలు జరుగకుండ ముందస్తు సమాచారం తోనే నియంత్రించాలని,రాత్రి గస్తీ ను మరింత పెంచాలని అవసరమైతే పట్టణాలలో సైక్లింగ్ చేస్తూ గస్తీ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాల్లో తగిన మార్పులు చేర్పులు చేపట్టాలని,ప్రతీ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదం ను ఎస్ హెచ్ ఓ స్వయంగా సమీక్షించాలని అన్నారు.రోజూ ఎక్కువ మొత్తం లో తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చెయ్యాలని అన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ దగ్గర,జిల్లా లోని ప్రతి గ్రామం,మున్సిపాలిటీ వార్డు లలో సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని,ఏర్పాటు చేసిన చోట పని చెయ్యని కెమెరాలను పునరుద్ధరించడం లేదు మార్పు చెయ్యడం చెయ్యాలని అన్నారు.అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి పర్యవేక్షించాలని అన్నారు.అధికారులు తమ పరిధిలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి అని,నిత్యం ఫీల్డ్ లో ఉండాలనీ,హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి పై రౌడీ షీట్స్ ఓపెన్ చెయ్యాలని అన్నారు.సోషల్ మీడియా లో ఎల్లపుడూ నిఘా ఉంచాలని,గ్రామ లలో వాట్సాప్ గ్రూపులల్ సైతం నిఘా ఉంచాలని అన్నారు.మహిళ ల పై జరిగే నేరాలు,వేధింపుల పై అలసత్వం వద్దని,అట్టి ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని సూచించారు.బెట్టింగ్ వ్యసనం వైపు యువత వెళ్లవద్దని,బెట్టింగ్ లు అడిన,ఆడించిన అట్టి వారి పై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.మాదక ద్రవ్యాల వినియోగం జిల్లాలో కనిపించనప్పటికీ వాటి సరఫరా,వినియోగం పై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డి.ఎస్పి వై మొగులయ్య,గద్వాల్,ఆలంపూర్,శాంతి నగర్ సీఐ లు టంగుటూరి శ్రీను,రవి బాబు,టాటా బాబు,సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై,ట్రైనీ ఎస్సై లు,పాల్గొన్నారు.

## కవితక్క..దీక్షల అర్థం ఏమిటీ?

హైదరాబాద్ : ప్రతిపక్షంలో దీక్షలు.. అన్నేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు కవితక్క?ఇటీవల కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ వివిధ రకాల ఆందోళనలు చేపట్టారు. రైతుల కోసం సన్నచిలక మిర్చి దండలతో, మహిళల కోసం పోస్ట్కార్డ్ ఉద్యమంతో, లేదా హస్తకళాకారుల కోసం ఎండిన పంటలతో ఆమె నిరసనలు దృష్టిని ఆకర్షించాయి. ఈ ఆందోళనలు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రైతులు, మహిళలు ఇతర వర్గాలను విస్మరిస్తోందని ఆరోపిస్తూ జరిగాయి. తాజాగా ఆమె అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటు చేయాలని దీక్ష చేపట్టారు. ఇందిరా పార్కు ఎదుట దీక్ష చేపట్టారు. ఆశ్చర్యం ఏమిటంటే.. నాడు సీఎంగా కేసీఆర్ ధర్నా చౌక్ ఎత్తివేయాలని ఆదేశించారు. విపక్షాలు, కార్మిక సంఘాలు కోర్టుకు వెళ్లి ధర్నా చౌక్ సాధించుకున్నాయి. ఇప్పుడు అదే ధర్నా చౌక్లో కవిత ధర్నా చేయడం గమనార్హం. అయితే ధర్నాలు, దీక్షలు ఇప్పుడు చేస్తున్న కవిత.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పూర్తిగా పరిష్కరించలేదన్న ప్రశ్నలకు కారణమవుతోంది.బీఆర్ఎస్ తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉంది. అయినా కవితప్రస్తుతం ప్రశ్నిస్తున్న ఒక్క పని కూడా చేయలేదు. అయినా నాడు కవిత ఈ అంశాలపై తండ్రిని, అన్నను ఎప్పుడూ ప్రశ్నించలేదు. సామరస్యంగా అయినా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించలేదు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

జగదేవపూర్:ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి)

రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యమత్యంగా అందరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని , పేదలకు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో జై బాపు.. జై భీమ్. జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా బయలు దేరారు. గ్రామంలో కాలనీల వెంట ర్యాలీగా వెళ్లూతూ మహనీయుల జీవిత చరిత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్ లు ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని, అలాగే రాజ్యాంగం మార్చాలని చూస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం జై బాపు..జై బీమ్..జై సంవిధాన్ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. అందరూ ఐక్యమత్యంగా రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు పోరాటం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తుందని, ప్రజా పాలన కాంగ్రెస్ లక్ష్యమన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రాయితీపై గ్యాస్, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదలు ఎవరూ కూడా నిరాశ చెందవద్దని అర్హులైన వారందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్ నేడు గజ్వేల్ కు ఎమ్మెల్యేగా ఉండి ఫాంహౌస్ కు పరిమితం అయ్యారని, జనంలోకి వచ్చి గజ్వేల్ ప్రజల సమస్యలు పట్టించుకోవాలని డిమాండ్ చేశారు.

### మల్లమ్మ రందీ పడకు...

మల్లమ్మ రందీ పడకు..హస్తం పేదల నేస్తం..నీకు ఇందిరమ్మ ఇళ్లు ఇందిరమ్మ రాజ్యం ఇస్తుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి తిగుల్ గ్రామంలో ఎస్సీ కాలనీలో గుడిసెలో ఉంటున్న మల్లమ్మకు భరోసా ఇచ్చింది. ఎస్సీ కాలనీలో ర్యాలీగా వెళ్లుతున్న క్రమంలో మల్లమ్మ ఆంక్షారెడ్డికి ఇదే నా గుడిసె..నాకు ఇందిరమ్మ ఇల్లు ఇయ్యాలి అంటూ వేడుకోగా మల్లమ్మను ఆంక్షారెడ్డి అక్కున చేర్చుకుని ముచ్చటిస్తూ ముందుకు సాగింది. తమ గోడును విని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చింది. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు మంజుల మహేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, మల్లేశం, మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ రెడ్డి, మునీర్, భాస్కర్ రెడ్డి, నాయకులు ఐలయ్య, మనోజ్, లోకేష్, కరుణాకర్, నర్సింహ్మారెడ్డి, ఎల్లారెడ్డి, జనార్ధన్ రెడ్డి, మల్లేశం, శ్రీరాంరెడ్డి, నితీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే దేవాలయ అభివృద్ధి అన్నపూర్ణ మాత దాసోహ భవనం ప్రారంభం



- దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా
- తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :-

అందరి సమిష్టి కృషితోనే దేవాలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు తాండూరులో పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవస్థానం ద్వారా నూతనంగా నిర్మించిన అన్నపూర్ణ మాత దాసోహ (నిత్య అన్న దానం) భవనమును ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శివ పార్వతుల కళ్యాణమహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో ఎన్నడూ లేని విధంగా ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దేవాలయం అభివృద్ధికి కావాల్సిన



నిధులు ప్రభుత్వ పరంగా కూడ పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. అన్నపూర్ణ మాత దాసోహం భవనం నిర్మాణంలో భాగస్వామ్యం అయిన ఆలయం కమిటీ సభ్యులు, వీరశైవ సమాజం సభ్యులతో పాటు అందరిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. నేటి నుంచి ఎన్నో ప్రాంతాల నుండి వచ్చి భక్తులకునిత్య అన్నదాన కార్యక్రమం ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుందని చెప్పారు. ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న జాతర ఉత్సవాలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని భక్తులు ప్రజా ప్రతి నిధులు ఆలయ కమిటీ సభ్యులు అధికారులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, పట్లోళ్ళ నర్సింలు, మాజీ కౌన్సిలర్లు సోమశేఖర్, లింగతల్లి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బంటు వేణు, కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జైల్ భరో ఆందోళన్‌లో అడ్డుకున్న పోలీసులు

- గిరిజన నాయకులు పాత్లావత్ గట్ట్యా నాయక్, గోవింద్ నాయక్ ముందస్తు అరెస్టు

పరిగి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)

జైల్ భరో ఆందోళన్ కార్యక్రమంను పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేసారని బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ అన్నారు. భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు ఆధ్వర్యంలో మన్యావర్ వామన్ మేశ్రం పిలుపు మేరకు ఏప్రిల్ 9 బుధవారం న జైల్ భరో కార్యక్రమం చేసే ప్రయత్నంను అడ్డుకునే క్రమంలో అర్ధరాత్రి నుండి ముందస్తుగా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ ఖడించారు. భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులను జిల్లా పోలీసు యంత్రాంగం కాలరాస్తుందని అన్నారు. జైల్ భరో ఆందోళన్ యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలో సగానిక పైగా ఉన్న బీసీ సోదరులకు కుల ఆధారిత జనాభా లెక్కలు చేసి మండల్ కమిషన్ రిపోర్ట్‌ను అమలు చెయ్యాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎంలను తొలగించి బ్యాలేట్ పేపర్ ద్వారా కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. బీహార్ లోని బోధ్ గయాలో బుద్ధ విహార్‌ను బ్రాహ్మణుల నుండి విముక్తి కోసం ఆందోళన్



చేస్తున్నామని, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యాలు చేసినందుకు నిరసన తెలుపుతున్నామని, ముస్లిం సోదరుల వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్ ను వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. దేశంలో అన్ని సమస్యలకు ముఖ్య కారణం ఈవీఎం మిషన్లే కావున బ్యాలేట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని ఈ జైల్ భరో ఆందోళన్ అని అన్నారు. ఈ కార్య క్రమంలో బీఎంపీ పార్టీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, పెద్దిరాజు, గట్టుపల్లి రవి, బిచ్చిలింగం, కొర్ర బాలకృష్ణ, వినోద్, గణేష్, అరుణ్ నాయక్ బీవీఎం జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్

సంగారెడ్డి , ఏప్రిల్ 9 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు సదాశివపేట , సంగారెడ్డి జిల్లా , నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగింది. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడు తూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదే విధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో



చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పూలే గారి 199వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటన లో తెలిపారు. తేదీ 11-04-2025, శుక్రవారం నాడు సంగారెడ్డి పట్టణంలోని ఆర్ - బి కార్యాలయంప్రక్కన ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతిని ఘనంగా జరిపేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు.మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అరించిన పిదప శాంతి నగర్ /కల్వకుంట రోడ్డులో ఏర్పాటు చేయనున్న సభలో సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు, వివిధ సంఘాల నాయకులు, యువత, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, జయంతిని విజయ వంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము గడువు ఈ నెల 15 వరకు పెంపు

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

భారత ప్రభుత్వం, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే 'ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము' రెండవ దశ దరఖాస్తు గడువు ఈనెల 15 వరకు అనగా తేదీ: 15-04-2025 వరకు పొడిగించారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు.ఈ ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి భత్యం రూ. 5000/- రూపాయలు మరియు ఒకేసారి రూ. 6000/- మంజూరు చేయబడతాయనీ 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందనీ ,ఈ ఇంటర్న్ షిప్ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకుంటా యన్నారు, ఈ ఇంటర్న్ షిప్ పథకానికి కావలసిన అర్హత ప్రమాణాలు: 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలి, కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు, 10"/12/ ఐటిఐ / పాలిటెక్నిక్ డిప్లొమా లేదా డిగ్రీ పూర్తయి ఉండాలి. గత సంవత్సర కుటుంబ ఆదాయం రూ.8 లక్షల లోపు కలిగి ఉండాలి.దరఖాస్తు చేయు విధానం: %pminternship. mca. gov.in% పోర్టల్ సందర్శించి లాగిన్ చేయలని యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వారి భవిష్యత్తును సు రక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించు కోవలన్నారు.

## ఘనంగా దివంగత నేత ఆలె నరేందర్ వర్ధంతి



కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల నరేంద్ర పార్క్ లో దివంగత నేత, టైగర్ ఆలే నరేంద్ర 11వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు బల్గూరి రంగారావు నరేందర్ విగ్రహాని కి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం అధ్యక్షులు పుట్టా శివశంకర్, వెంకటేష్ గౌడ్, కుమార చారి, నరసింహారావు, ఆర్కే చారి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రౌడీ షీటర్లకి సీఐ నరసింహ రాజు కౌన్సెలింగ్

**శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవు**



**బాలానగర్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :**

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు బుధవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న వేడుకల దృష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉన్న 5 మంది రౌడీషీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, భవిష్యత్తును, కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు సీఐ హితవు పలికారు. ఇందులో ఎస్ఐలు రాంనారాయణ్, సరితా రెడ్డి, వినోద్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా సన్న బియ్యం పంపిణీ

**– కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :**

ప్రతి పేదవాడికి ప్రాణమైన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకం ప్రారంభించబడిందని ఇది దేశంలోనే మొట్టమొదటిది అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి పేదవాడి ముఖంలో ఆనందం వ్యక్తమవుతోంది అన్నారు. సన్న బియ్యం లబ్ధిదారుడు బాలనగర్ కు చెందిన రవి ముదిరాజ్ ఆహ్వానం మేరకు బుధవారం బండి రమేష్ పాటు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రవి గృహంలో సన్న బియ్యం భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదవాడి సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, మధుసూదన్, లక్ష్మయ్య, శివ చౌదరి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సీఎం సహాయనిధిని అందిస్తాం





**– ఎంతో మంది పేదలు సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధి పొందారు**

**– 169 మంది లబ్ధిదారులకు చెక్కులు అందించాం**

**– రూ.70లక్షల 20 వేల నిధులు విడుదల**

**– తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :-**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి పేదవాడి ఆరోగ్యం కోసం పది లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేయడంతో పాటు అత్యవసర సమయానికి సీఎంఆర్ఎఫ్ నిధులను సైతం విడుదల చేస్తున్న విషయం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. బుధవారం రోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా విడుదలైన లబ్దిదారులకు చెక్కులను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భారం తగ్గించడం కోసం ఎన్నడు లేని విధంగా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. తాండూరు నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్ మండలం, తాండూరు మండలంతో పాటు తాండూరు పట్టణానికి చెందిన 169 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దాదాపు రూ. 70లక్షల, 20 వేల (డెబ్బై లక్షల ఇరవై వేలు) విలువ గల సీఎం ఎస్ఆర్ చెక్కులను అందించమన్నారు. గతంలో కూడా వందలాది మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందించమన్నారు. ఆ కుటుంబాలు ఎంతో సంతోషంగా ఉన్నాయని గుర్తు చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం పేదల కోసం ఎన్ని నిధులైన విడుదల చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాండూరు పట్టణ అధ్యక్షుడు అబిబ్ లాల, పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ ఆధ్వర్యంలోని పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**– అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్**

**సంగారెడ్డి , ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



ఈ నెల 8 నుంచి 22 వరకు పోషణ అభియాన్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా, స్త్రీ, శిశు సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ముఖ్యంగా మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత పై, 2. పోషణ ట్రాకర్ లో లబ్ది దారుల రిజిస్ట్రేషన్ల పై అవగాహన, 3. పోషణలోపు ఉన్న పిల్లలను గుర్తించి పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషక ఆహారం కార్యక్రమంలో నమోదు చేసి వారి పోషణ స్థితిని మెరుగుపరిచే అవగాహన కార్యక్రమాలు, 4. ఊబకాయాన్ని తగ్గించే విధంగా జీవన శైలిలో మార్పులు తీసుకొచ్చే విధంగా ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని తగ్గించడం ద్వారా పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, కౌమార బాలికల ఆరోగ్యాన్ని మెరుగుపరచమే అని అన్నారు. రక్తహీనత ,తక్కువ బరువుతో జననాలు ,పోషకాహార లోపాలను తగ్గించడానికి లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 8 నుంచి 22 వరకు జిల్లా వ్యాప్తంగా పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు దీని ఉద్దేశాన్ని అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార అవసరాలను వివరించలన్నారు. ఆహార పదార్థాల శక్తిని తెలియజేయడం, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి, డి ఆర్ డి ఓ జ్యోతి, జిల్లా వైద్యాధికారి, గాయత్రి దేవి, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, సీడీపీవోలు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలి

**– ప్రజల కంటే పెట్టుబడిదారులపై ప్రేమ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**జహీరాబాద్, ఏప్రిల్ 09( ప్రజా జ్యోతి న్యూస్)**



కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు కేవలం పెద్దలకు మాత్రమే మేలు చేస్తూ బడా బాబుల లాభాల కోసం పేద ప్రజలపై భారాల మోపుతుందని అందులో భాగంగానే గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని వాటిని తక్షణమే తగ్గించాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలను నిరసిస్తూ బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేవలం పెట్టబడుదారులు పారిశ్రామికవేత్తలకు బడాబాబులకు అనుకూలంగా వాళ్ళ లాభాల కోసం పని చేస్తుంది తప్ప ఉపాధి లేక జీవనం కొనసాగించడమే గగనంగా మారిన నేటి తరుణంలో ప్రజల సమస్యలు పట్టించు కోకుండా ప్రజల అవసరాలు తీర్చకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలి కేవలం కొంత మంది ప్రయోజనాలకు పని చేయడం సరైన పద్ధతి కాదని తక్షణమే తీరు మార్చుకోవాలని పెంచిన ధరలను తగ్గించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొడి నర్సింలు, సలీం, దుర్గాప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిందేశ్వర్ ప్రసాద్ మండల్ బీసీల ఆరాధ దైవం బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):**

మండల్ కమిషన్ చైర్మన్ బీసీల ఆరాధ్య దైవం జ్ఞాపకార్థం అవార్డుల ఫంక్షన్‌కు హైదరాబాద్ పార్లమెంట్ ఎంపీ కాంటెస్టెండు అభ్యర్థి ప్రముఖ బీసీ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను ఆహ్వా నించిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బిందేశ్వర్ ప్రసాద్ మండల్ బీసీల ఆరాధ్య దైవం జ్ఞాపకార్థం మండల్ అవార్డుల ఫంక్షన్ తేదీ 13 ఏప్రిల్ 2025 ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. అవార్డుల ఫంక్షన్ సమావేశానికి ప్రముఖ బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీ నాయకులను పెద్దలను ఆహ్వానించడం జరిగింది ఇందులో భాగంగా హైదరాబాద్ నుండి ఎంపీగా పోటీ చేసిన హైందవి డిగ్రీ పీజీ కాలేజ్ విద్యాసంస్థల అధినేత గడ్డం గంగాధర్ ట్రస్ట్ చైర్మన్ ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందిస్తున్న గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ని మర్యాద పూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. శ్రీనివాస్ యాదవ్ గారు కూడా గౌరవప్రదంతో తప్పకుండా అవార్డు ఫంక్షన్కు మిత్రులు నా కార్యకర్తలతో సహా వచ్చి అవార్డు ఫంక్షన్ విజయవంతం చేస్తానని బేరి రామచంద్ర యాదవ్‌తో చెప్పడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ ఆహ్వానిస్తూ మీరు తప్పక రావాలని మీ అభి మానులు కార్యకర్తలు అందరిని తీసుకొని వచ్చి అవార్డుల ఫంక్షన్ ని విజయవంతం చేయాల్సింది గా కోరడం జరిగింది. హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రాజధాని తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదట మండల కమిషన్ జ్ఞాపకార్థం బిందేశ్వర్ ప్రసాద్ మండల్ పేరుతో అవార్డులు ఫంక్షన్ చేయడం విశేషం అందుకుగాను 33 జిల్లాల నుండి ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా చుట్టుపక్కల జిల్లాల వాళ్ళు



హాజరై జయప్రదం చేయాలని కోరడం జరిగింది. సేవా భావంతో బహుజనుల రాజ్యాధికారం కోసం పాటుపడే వాళ్లకు సేవ చేసి నిస్వార్థం గా జీవనం సాగించే వాళ్లకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ అందరికీ కలుపు కొని రాజ్యాధికారం కోసం ఉద్యమించే వారికి ఈ అవార్డును బహుకరిం చడం జరుగుతుందని బేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎంపీ గడ్డం శ్రీనివాస్ యాదవ్ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మరియు చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కెసాయన్న ముదిరాజ్, అందాల కుమార్ యాదవ్ యువజన విభాగం అధ్యక్షులు, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ యూత్ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ యాదవ్ పాల్గొని గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ని గౌరవప్రదంగా ఆహ్వానించడం జరిగింది.

# వివోఏ చేసిన తప్పిదంతో శ్రీనిధి సహాయం నిలిపివేశారు





- శ్రీ నిధి చెల్లింపులో అవినీతి జరిగిందనే వివోఏ ను తొలగించాం
- ఇకముందు డ్వాక్రా సంఘాల మహిళలకే వివోఏ బాధ్యతలు
- అల్లాపూర్ గ్రామ సంఘంలో తీర్మాణం
- వచ్చేనెల 13న కొత్త వివోఏ నియామకం
- వివరాలు వెల్లడించిన ఐకేపీ ఏపిఎం

**తాండూర్ ఏప్రిల్ 9ప్రజా జ్యోతి :-**

గత రెండేళ్ల క్రితం వివోఏ చేసిన అవినీతి తప్పిదంతోనే ఈ గ్రామానికి శ్రీనిధి సహాయం అందడం లేదంటూ తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ సంఘంలో ఐకెపి ఎపిఎం ఆనంద్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు డ్వాక్రా సంఘాల మహిళలలతో ఏర్పాటు చేసిన గ్రామ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం జరిగిన సోషల్ ఆడిట్ సమయంలో డ్వాక్రా సంఘాల మహిళల నుండి వసూలు చేసిన శ్రీనిధి డబ్బులను జమ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవ హరించి అవినీతికి పాల్పడ్డారని ఉద్దేశంతో అప్పటి డిఆర్ డి ఓ ముగ్గురు వివోఏలను తొలగించడం జరిగిందని చెప్పారు. అందులో తాండూర్ మండలంలోని జిన్గుర్తి గ్రామంలో వివోఏగా విధులు నిర్వహిస్తున్న శివరాం, అల్లాపూర్ గ్రామంలోని వివోఏ యూసుఫ్,కరన్ కోట్ వివో ఏ మణెమ్మ, లను తొలగించడం జరిగిందని చెప్పారు. ఎట్టి పరిస్థితిలోను డ్వాక్రా సంఘాల మహిళలు ఎవరికి కూడా అదనంగా ఎటువంటి డబ్బులు చెల్లించవద్దని సూచించారు. మండల సమైక్యకు చెల్లించాల్సిన వాటాదనంరుసుము తప్ప మరే విదంగాను డబ్బులు చెల్లించవద్దన్నారు. అల్లాపూర్ గ్రామ సంఘంలోని ఓ సంఘానికి వచ్చిన బ్యాంకులోన్ డబ్బుల నుంచి రూ 10వేల రూపాయల డబ్బులు తొలగించిన వివో ఏ యూసుఫ్ కు ఎందుకు ఇచ్చారని బుధవారం జరిగిన గ్రామ సంఘం సమావేశంలో ఐకేపీ ఏపీఎం ప్రశ్నించారు. ఆ సంఘం బాధ్యతలు సంఘం లీడర్ వద్ద ఉంటాయని ఖాతాలో జమ ఉన్న డబ్బులు ఎందుకు తీసారో కూడా అవగాహన లేకపోతే ఎలా అని గుర్తు చేశారు. ఇకమీదట తొలగించిన వివోఏ యూసుఫ్ అల్లాపూర్ గ్రామ సంఘానికి సంబంధిం చిన లావాదేవీల పుస్తకాలు రాయడానికి వీలులేదని తీర్మానిం చారు. తదుపరి సమావేశం వచ్చేనెల 13న ఉంటుందని ఏకగ్రీవంగా తీర్మాని ంచారు. అట్టి సమావేశంలోనే ఓ సంఘానికి చెందిన చదువుకున్న మహిళకు వివోఏ బాధ్యతలను అప్పగిస్తామని చెప్పారు. ఇట్టి సమావేశం లో గ్రామ సంఘం ప్రతినిధులు, ఐకిపీ సిబ్బంది అనుసుజా, ప్రభు, సంధ్యా తదితరులు ఉన్నారు.

# శివ భక్త మార్కండేయ స్వామి ప్రధాన ద్వారగడప పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలో నూతనంగా నిర్మిస్తున్న శివభక్తా మార్కండేయ స్వామి దేవాలయంలో కీర్తిశేషులు జిల్లా సహవేవ్ జ్ఞాపకార్థం విరాళంగా దేవాలయ ప్రధాన ద్వారము, గడపను ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన జిల్లా గణేష్ అందించారు. ఇందులోభాగంగా వారి కుటుంబ సమేతంగా బుధవారం గర్భగుడిలో గడప రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో కొండపాక గ్రామ పద్మశాలి సంగం అధ్యక్షులు మంతెన నాగరాజు, మామిడాల వెంకటేశం, రవి, యాదగిరి, నవీన్, నాగరాజు, పద్మశాలి కులబంధువులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లి నియోజకవర్గం సమస్యలపై ఈటెల రాజేందర్ కు వినతిపత్రం అందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :**

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి కూకట్ పల్లీ నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలోనీ ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, కెపిహెచ్బి కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జి. రమేష్, పిట్ల మనోహర్, కొత్తూరి రమేష్, డివిజన్ అధ్యక్షులు ఎర్రస్వామి, కిరణ్ కుమార్ మహిళా నాయకులు శివరంజని, శ్రీలత, రూప తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన గంగాపూర్ మాజీ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజ్



**చిన్నకోడూర్, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి):**

మండల పరిధి రామునిపట్ల గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు .ఈ సందర్భంగా గంగాపూర్ మాజీ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజ్ మాట్లాడుతూ రైతులు వడ్లు ఎండబోసి ఆర బోసిన వడ్లను కొనుగోలు కేంద్రంలోనే అమ్మాలి దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కుమార్ , మాజీ వార్డు సభ్యులు శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**చిన్నకోడూర్, ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి):**

మండల పరిధి చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో గంగాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ సొసైటీ చైర్మన్ ముల్కల కనకరాజ్, సిద్దిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ తో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని,రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని అన్నారు. పచ్చి వడ్ల పేరుతో మండల వద్దనే అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ గంగా సరిత పర్శరాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు యాదవ్, అగ్రికల్చర్ ఏఈఓ శిరీష, పంచాయతీ కార్యదర్శి గీతాంజలి, మండల కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, హమాలి సంఘం అధ్యక్షులు బాలయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి..

**- సిపిఎం శాఖ కార్యదర్శి కొండం సంజీవ్ కుమార్**

సిద్దిపేట ప్రజాజ్యోతి:

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పేదల మీద భారం మోపే పద్ధతిని మానుకోవాలని. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులతో కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పైన 50 రూపాయలు పెంచడం దుర్మార్గమైన చర్య అని పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకొని పేదల పై బారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. మరో ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ పై సబ్సిడీ నీ అన్ని కుటుంబాలకు వర్తింపచేయడం లేదని సబ్సిడీని పేదలందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పేదలపై భారాలు మోపే ప్రజా వ్యతిరేక విధానాల పై సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా కలిసి రావాలని సంఘటితమై పోరాడాల.

## మోమిన్ పెట్ లోని ప్రభు కాలనీ నందు ప్రజలచే అవేర్నెస్ ప్రోగ్రాం అనేది నిర్వహించబడింది

మోమిన్ పెట్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి



ఇందులో మోమిన్ పెట్ పోలీస్ ఆఫర్ అందరూ పాల్గొన్నారు ముఖ్యంగా సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యత మరియు సైబర్ అవేర్నెస్ కి సంబంధించి జాగ్రత్తలు అదేవిధంగా ఒకవేళ ఇంటికి తాళం వేసినచో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి దొంగతనాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి మరియు రోడ్డు ప్రమాదాల గురించి మైనర్ డ్రైవింగ్ యొక్క పర్యవసనాల గురించి వివరించడం జరిగింది.

## వంతెన నిర్మాణంలో జాప్యం ఎందుకు.

**- శంకుస్థాపన చేశారు.. పనులు వదిలేశారు.**

**- ఇబ్బందుల్లో ప్రయాణికులు,ప్రజలు**

**- ప్రాణాలు పోతున్న పట్టించుకోని అధికారులు**



జహీరాబాద్, ఏప్రిల్ 09( ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం ప్యాలవరం సమీ పంలో వంతెన నిర్మాణంలో జాప్యం నెలకొంది. ప్రతిఏటా వర్షాకాలంలో వరద ఉధృతి పెరిగినప్పుడు గ్రామానికి వెళ్లలేని పరిస్థితి వంతెన నిర్మించి ఇక్కట్లు తీర్చాలని గ్రామస్థులు పార్టీలకు అతీతంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగి నిధులు మంజూరు సాధించు కున్నా... నేటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఎంపీ సురేష్ షె ట్కార్, ఎమ్మెల్యే మాణిక్ రావు నాలుగు నెలల కిందట పనులకు శంకుస్థాపన చేశారు. వంతెన నిర్మా ణానికి పీఆర్ఆర్ శాఖ నుంచి రూ.3 కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటి కైనా త్వరితగతిన వంతెన పనులు ప్రారంభించి వర్షాకాలం నాటికల్లా పూర్తిచేస్తే ప్యాలవరం, దేవరంపల్లి, ఈదులపల్లి, దిగ్వాల్ గ్రామాల ప్రజలు ఇబ్బందులు తొలగిపోతాయి

# ఆడంబరమెరుగని ఆదర్శ నేత చంద్ర రాజేశ్వర్ రావు

**- సిపిఐ సీనియర్ నాయకులూ కందిమళ్ల ప్రతాప్ రెడ్డి**

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):



భారత కమ్యూనిస్ట్ పార్టీలో అత్యున్నత స్థానంలో ఉన్న తానొక గొప్ప సిద్ధాంతవేతననే బడాయిని ప్రదర్శించక చంద్ర రాజేశ్వర్ రావు ఆడంబరమెరుగని ఆదర్శ నేత అని సిపిఐ సీనియర్ నాయకులూ కంది మళ్ల ప్రతాప్ రెడ్డి అన్నారు.కమ్యూనిస్ట్ యోధుడు చంద్ర రాజేశ్వర్ రావు 31వ వర్ధంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్, కొండాపూర్, సీఆర్ ఫౌండేషన్ లోని అయన విగ్రహానికి సిపిఐ సీనియర్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు కందిమల్ల ప్రతాపరెడ్డి, సీఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సిఆర్ ఫౌండేషన్ కార్యదర్శులు చెన్నమనేని వెంకటేశ్వర రావు, పిడికిటి సంధ్యాకుమారి ఉపాధ్యక్షులు కంభంపాటి అజయ్, కోశాధికారి వి.చెన్నకేశవ రావు, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.రజిని, మహిళా సంక్షేమకేంద్రం డైరెక్టర్ జోశ్యభట్ల కల్పన, సభ్యులు కనపర్తి జ్యోస్న,వి.లలిత, తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కందిమల్ల ప్రతాపరెడ్డి మాట్లాడుతూ వంద సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో భారత జాతీయ ఉద్యమంలోనూ, స్వాతంత్ర ఉద్యమంలోనూ, సంస్థాన విలీనద్యమలోను ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జమీందారీ జాగిరదారి భూస్వామ్య వ్యవస్థ నిర్మూలించడంలో చంద్ర రాజేశ్వర్ రావు నిర్వహించిన పాత్ర చెప్పుకో తగినదని, పార్టీ చీలి క్లిష్టమై పరిస్థితులలో ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టి పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలోను, వారి కృషి మరువ లేదనని అన్నారు. రాజ్యాంగ,ప్రజాస్వామ్య, లౌకికవాద రక్షణకు, దేశ సమైక్యతకు కృషిచేసిన గొప్ప మానవతావాది చంద్ర రాజేశ్వరరావు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం సలహా కమిటీ సభ్యులు రాజేందర్ రావు, డాక్టర్ మండవ గోపీచంద్, తమ్మారెడ్డి తాన్యా, కే చందు యాదవ్, రామకృష్ణ ఎవరెవరు డాక్టర్ పి. సరస్వతి, వృద్ధాశ్రమ వాసులు, మహిళా సంక్షేమ కేంద్రం వృత్తివిద్యా కోర్సుల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# బాటసారులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయి

**- కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :



చలివేంద్రాలు పెట్టడం వల్ల బాటసారిలకు ఎంతో ఉపయోగపడతాయని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం జనసైనికులు సలాది శంకర్, పుప్పాల అంజి, సుంకర సత్యసాయిల ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం లోని రమ్య గ్రౌండ్ సెంటర్ వద్ద కేపిహెచ్బి మూడవ ఫేజ్లో లో కూకట పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రం ప్రారంభించారు. ప్రత్యేక అతిధులుగా మోతెపల్లి భరత్ కుమార్, తోట రమేష్, అట్లూరి దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగ ప్రేమ కుమార్ మాట్లాడుతు గత ఐదు సంవత్సరాలుగా రమ్య గ్రౌండ్ సెంటర్లో చలివేంద్ర ద్వారా వేసవి ఎండలలొ అలసిన బాటసారులకు మజ్జిగ, చల్లటి నీరు అందించిన జన సైనికుల సేవా దృక్పదమునకు అభినందిస్తూ కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలొ ఇటువంటి చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని జనసేన నాయకులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, నాగేంద్ర, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, భరత్, రాము, సుబ్బు, వాసు, స్వామి, దొరబాబు, పోలేబోయిన శ్రీనివాస్,మండల రమేష్, పులగం సుబ్బు, వీర మహిళలు యాల్లా శిరీష, అనిత, గాలి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వార్షికోత్సవం మరియు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ

అసిఫ్‌నగర్‌లోని దత్తాత్రేయ కాలనీలో ఉన్న ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు, ఇటీవల దత్తాత్రేయ కమ్యూనిటీ హాల్‌లో వార్షికోత్సవం మరియు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అత్యంత హర్షాతిరేకాలతో నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, సిబ్బంది తదితరులు చురుకుగా పాల్గొన్నారు. చిన్నారుల ఉత్సా హభరిత ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ప్రతి ఒక్కరు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి అవకాశం కలిగింది. యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రులు తమ పిల్లలు గ్రాడ్యుయేట్ అవుతుండటం చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పాటలు, నృత్యాలు, నాటికలు, పద్యాలు సభలో ఉత్సాహాన్ని పెంచాయి. చిన్నారుల ఆత్మ విశ్వాసం, ప్రతిభ, కృషి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి శ్వేత గారు మాట్లాడుతూ – "విద్యార్థులు ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూ, విశ్వాసంతో ఎదుగుతారు. వారి విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం చాలా అవసరం. ఈ రోజునమా పిల్లల భవిష్యత్తు పటిష్టంగా ఉండేలా ప్రేరణ కలిగిం చాం,"అని తెలిపారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేయడంజరిగింది. ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి కృషిని కొనియాడారు.

## బసవేశ్వర స్వామి జయంతిని అధికారికంగా నిర్వహించాలి వీర శైవ సమాజం నేత శివప్ప

సిద్దిపేట ప్రజాజ్యోతి:




ఈ నెల 30న వీర శైవ సమాజం ఆరాధ్య దైవం బసవేశ్వర స్వామి జయంతి నిర్వహిస్తున్నట్లు నిర్వహుకులు శివప్ప తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వీరశైవ సమాజం నాయకులు మాట్లాడారు. బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసి ఆయన జయంతి నీ అధికారికంగా జరపాలని కోరారు. బసవేశ్వర స్వామి జయంతి నీ కుల మత సంబంధం లేకుండా అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. గత ప్రభుత్వంలో ఆయన జయంతి నీ గత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల బద్రప్ప, ప్రశాంత్, కర్నె నాగరాజు, బావుపల్లి యాదగిరి, గందే శివకుమార్, బావుపల్లి వీరేశం, గరుగుపల్లి పల్లి రాజమౌళి, శంకరశెట్టి శివలింగం, బద్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా జరుపుకుందాం

- పూలే జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి
- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్

చేవెళ్ల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):

సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా జరుపుకుందామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్ అన్నారు. మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.అంటరాని ప్రజలకు విద్యను అందించడానికి ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. 18 శతాబ్దంలో అంటరానితనం బుసలు కొడుతున్న తరుణంలో సమాజంలోని శూద్ర, అతిశూద్ర ప్రజలను అక్షరాసులుగా చేయడానికి సమరశీల ఉద్యమాలు చేశారు. సమాజంలోని ఆయనను ఎన్నో అవమానాలకు గురి చేశారు. తన భార్య సావిత్రిబాయి పూలేకు



కూడా విద్య నేర్పి, వెలివాడలకు పంపించి ఆయా ప్రజలకు అక్షరాలు నేర్పమని చెప్పారు. మహాత్మ జ్యోతి రావు పూలే గారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. సమాజం లోని బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి తోడ్పడిన జ్యోతిబా పూలే జయంతిని ప్రతి మండల, గ్రామ కేంద్రాలలో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా పెట్టాలని అన్నారు. ఆధునిక కాలంలో కూడా ఇంకా అంటరానితనం కొనసాగడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే అన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ సమాన అవకాశాల కోసం ఉద్యమాలు చేయాలన్నారు.

# జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ చీమల్దరి గ్రామాన్ని సందర్శించిన బిఎస్ఎన్ఎల్ జాతీయ కార్యదర్శి నీరాజ్ మిట్టల్

మోమిన్ పేట్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి

జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు పొందిన చీమల్దరి గ్రామం దేశానికి ఆదర్శం అని బీఎస్ఎన్ఎల్ టెలికాం జాతీయ కార్యదర్శి నీరాజ్ మిట్టల్ సందర్శించారు. జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ చీమల్దరి గ్రామంలో అమలు చేసిన బ్రాడ్ బ్యాండ్ సేవలను దేశ స్థాయిలో అమలు చేసేందుకు ఆలోచిస్తున్నామని టెలికాం జాతీయ కార్యదర్శి నీరాజ్ మిట్టల్ పేర్కొన్నారు. బుధవారం మోమిన్ పేట మండలం చీమల్దరి గ్రామాన్ని బిఎస్ఎన్ఎల్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో గతంలో ఉన్న బ్రాడ్బ్యాండ్ సేవలు తగ్గడంలో కారణమేమిటని ఆయన అధికారులను అడిగి తెలుసుకోగా, ఆ గ్రామానికి చెందిన ఒక వినియోగదారుడు మాట్లాడుతు గ్రామస్థులతో మట్లాడి, ప్రస్తుతం 40, వైపై మాత్రమే వినియోగంలో ఉన్న బీఎస్ఎన్ఎల్ మరియు టీవీ కనెక్షన్ల వినియోగాన్ని పెంచుకోవాలని ప్రోత్సహించారు. గ్రామస్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచగా, ముఖ్యంగా ధరలు ఎక్కువగా ఉండటం వల్ల



వినియోగం తగ్గినట్టు తెలిపారు. ఈ విషయమై ఆలోచించి నిర్ణయిస్తామని మిట్టల్ పేర్కొన్నారు. పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్న ఈ ప్రాంత ప్రజలు జీవనం సాగిస్తారన్న విషయాన్ని ఆయన గుర్తించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర, వికారాబాద్ బిఎస్ఎన్ఎల్ అధికారులు, ఎంపీడీఓ విజయలక్ష్మి, తహశీల్దార్ మనోహర్ చక్రవర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే అధికారులు పనిచేయాలి

- వార్డుల వారీగా అధికారులను నియమించాం
- వార్డు నెంబర్ 20,21,23 లో త్రాగు నీటి సమస్యపై ఆరా తీసిన ఎమ్మెల్యే
- పేదలకు అందించే సన్నబియ్యం పంపిణీలో జాప్యం కావొద్దు
- తాండూర్ ఎమ్మెల్యే బీఎంర్ .

తాండూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :-

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే అధికారులు నిరంతరం విధులు నిర్వహించాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం రోజు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ వార్డు అధికారులు, మున్సిపల్ పరిధిలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా విధులు నిర్వహిస్తున్న వార్డు ఆఫీసర్లతో ముఖాముఖిగా ఎమ్మెల్యే చర్చించారు. వార్డుల వారీగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు ఏ విధంగా పని చేస్తున్నారనే దానిపై వార్డు అధికారుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. పాత తాండూరు,గ్రీన్ సిటీ,అయ్యప్ప నగర్, మాణిక్ నగర్, ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మరింతగా అభివృద్ధి చేయడం కోసం నిధులు విడుదల చేస్తానన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రజలు సహకరించే విధంగా నాయకులు చొరవ తీసుకోవాలని సూచించారు. పట్టణంలోని వార్డు నెంబర్ 20,21,23లో త్రాగు నీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డిని ఆదేశించారు. సిడిఎఫ్ నిధులతో పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేద్దామని చెప్పారు.రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీపై ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.




జూనియర్ కళాశాల గ్రౌండ్స్ లో గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లో ఓవర్ ఫ్లో కావడం వల్ల నీరు వృధాగా పోతుందని పలువురు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వార్డు ఆఫీసర్లు ప్రతి ఒక్కరు కూడ విధిగా వార్డుల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. త్వరలో అన్ని వార్డుల వారీగా వార్డు కార్యాలయాలు ప్రారంభించే విధంగా కృషి చేయాలని కమీషనర్ కు సూచించారు. ప్రభుత్వం ద్వారా పేదలకు అందిస్తున్న సబ్సిడీ సంక్షేమ పథకాలు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్,పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వార్డుల వారీగా అధికారులను నియమించడం జరిగిందన్నారు.లీడర్స్ తో పాటు అధికారులు పని చేసినప్పుడే మున్సిపల్ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో, మున్సిపల్ కమిషనర్, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జి అధికారులు. పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భాజాపా బలోపేతానికి కృషి



అందోలు, (ప్రజాజ్యోతి):

ఆందోల్-జోగిపేట మున్సిపల్ పట్టణ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి క్రియాశీలక కార్యకర్తల సదస్సులో భాజపా బలోపేతానికి కృషి చేయాలని ఇన్చార్జిగా పాల్గొన్న జిల్లా నాయకులు మధు రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్ బృందంతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో భాజాపా బలోపేతానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి వివిధ అంశాలను చర్చించారు. గత దశాబ్ది కాలంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తూ 'సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్' అనే నినాదంతో భారత రాజకీయాల్లో పార్టీ తీసుకువచ్చిన పరివర్తన, దేశ అభివృద్ధి, సాధించిన ఆర్థిక పురోగతి వంటి అంశాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలని తీర్మానించుకున్నారు. కార్యక్రమంలో క్రియాశీలక సభ్యులు సుమన్, ఆంజనేయులు యాదవ్, సుజిత్ కుమార్, పాపయ్య, రాజు, కట్టరవి, హరీష్, రమేష్ పాల్గొన్నారు.

# 11 న అధికారికంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 09,

సామాజిక సంస్కరణాల నాందికర్త, మహిళలు, బలహీనవర్గాల విద్యాభివృద్ధికి రూపకర్త, సమ సమాజ స్థాపనకు స్ఫూర్తిదాత, మానవ హక్కుల అవిశ్రాంత యోధుడు మహాత్మా జ్యోతిభా పూలే 199వ జయంతోత్సవాన్ని ఈ నెల 11వ తేదీన అధికారికంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 న శుక్రవారం ఉదయం 10-30 గంటలకు ధ్యాన్ చంద్ చౌరస్తాలో గల జ్యోతిభా పూలే విగ్రహానికి పుష్పామాలంకరణ గావించి అనంతరం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని ఆడిటోరియమ్‌లో జ్యోతిభా పూలే చిత్రా పటానికి పుష్పామాలంకరణ, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించటం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు జిల్లాలోని బీసి, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు, జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యాలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చెయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఘనంగ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన

**- విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న సర్వేశ్వర అంబిక శివయోగి మరియు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



ప్రజా జ్యోతి రేగోడ్ : మండల పరిధిలోని ఆర్ ఇటిక్యాల గ్రామంలో బుధవారము ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు బుధవారం ఉదయం దుద్యాల సర్వేశ్వర మఠం శ్రీహరి అంబిక శివయోగి స్వామి వారి చేతుల మీదుగా యజ్ఞం పూజలు నిర్వహించి అనంతరం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరము ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంఘ సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, తెలంగాణ పత్రిక సంపాదకులు నీలకంఠం ముదిరాజ్ శ్రీనివాస్, ముదిరాజ్ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ బానిస నారాయణ, సంగారెడ్డి జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ పత్రి రామకృష్ణ, ముఖ్య అతిథులుగా పాల్గొని సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముదిరాజు కులస్తులను బిసి–డి నుంచిఏ కు మార్చడానికి తమ వంతు కృషిని నిర్వహిస్తామని వీలైతే రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ కులస్తులను ఏక తాటిపైకి తీసుకువచ్చి ముదిరాజులకు సమన్యాయం చేస్తామన్నారు పలువురు ఇటిక్యాల గ్రామ ముదిరాజ్ కులస్తులు ముఖ్య అతిథులకు శాలువాతో సన్మానించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేగోడ్ మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి శివకుమార్, మాజీ జెడ్పిటిసి రాజేంద్ర పాటిల్, సుంకే రమేష్, ఇటిక్యాల అధ్యక్షుడు వీరన్న, గోండ్ల బసవేశ్వర్, సతీష్ కుమార్,వెంకటేశం, వెంకట్, విట్టల్, నర్సింలు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ఇటిక్యాల గ్రామం ముదిరాజ్ సంఘం నుంచి కృతజ్ఞతలు తెలిపారు.


## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ



అల్లాదుర్గం ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాల లబ్ది దారులకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వివిధ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన మంది 33 మంది నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన పది లక్షలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, ప్ర. కార్యదర్శి బాలకిషన్ నాయకులు నర సింహారెడ్డి, చంద్రశేఖర్, అంజా గౌడ్, ప్రభు, శ్రీశైలం, సదానందం, బేతయ్య, రాజా గౌడ్, మహేష్, అబ్దుల్ నక్రు బాయ్, నాగరాజు, తదితరులున్నారు.

## అమ్మ మమ్మల్ని చల్లంగా చూడమ్మా

**- గ్రామదేవతలకు బోనాల సమర్పణ**



కొల్చారం ( ప్రజాజ్యోతి) ఏప్రిల్ 9 : అమ్మా మమ్మల్ని చల్లంగా చూడమ్మా అంటూ గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. మండల పరిధిలోని వరి గుంతం గ్రామం లో పెద్దమ్మ తల్లి రెండవ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నాడు ముదిరాజ్ సంఘ ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, దేవతలకు బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవార్లకు సమర్పిం చారు. ముదిరాజ్ సంఘ సభ్యులు ప్రతి ఇంటి నుండి పసుపు కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను నూతన వస్త్రాల ం ధరించిన మహిళలు భాజా భజంత్రీలతో శివసత్తుల నృత్యాలతో పోతురాజుల గావు కేకలతో గ్రామ కూడళ్లలో ఊరేగింపు నిర్వహించి నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల వరకు చేరుకొని అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేఘమాల సంతోష్, సొసైటీ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, మాజీ చైర్మన్ నర్సిము లు, గోవర్ధన్, శ్రీనివాస్, శేకులు, వెంకటేష్, సంఘమేశ్వర్, సత్యం, సత్యనారాయణ, అరిగే కిష్టయ్య, నర్సిములు, ముదిరాజ్ సంఘ సభ్యులు మహిళలు,గ్రామస్తులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. సిద్దం.ఉజ్వల్ రెడ్డి




జహీరాబాద్, ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి న్యూస్) రాజ్యాంగ పరిర క్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి అన్నారు. జైబాపు, జైభీం, జైసంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు జహీరాబాద్ మండలం చిరాగ్ పల్లి, బూర్దిపాడ్ గ్రామాల్లో పాద యాత్ర నిర్వహిం చారు. డా.సిద్దం. ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే విధంగా ఉన్నాయన్నారు. అనంతరం జహీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారత దేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు.కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించేందుకు రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు. ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్ మహ్మద్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ భీమయ్య, మాజీ సర్పంచ్లు నర్సింహారెడ్డి, జగన్మోహన్, మాజీ కౌన్సిలర్ శేఖర్, మాజీ యంపిటిసి లు హన్మంత్ రెడ్డి, నాగి శెట్టి, అశ్విన్ పాటిల్, నాథా నేయల్, మాజీ ఏ యం సి వైస్ చైర్మన్ అక్బర్, ఇమామ్ పటేల్, సునీల్ కుమార్, దిలీప్ కుమార్ మరియు మండల యూత్ కాంగ్రెస్ నాయకు లు, ఆయా గ్రామస్తులు, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలన్నదే ప్రభుత్వ లక్ష్యం





**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టేక్మాల్(ప్రజాజ్యోతి ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. మండల పరిధిలోని చంద్రు తండాలో లంబాడా సామాజిక వర్గానికి చెందిన రమావత్ పీర్య ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు ఇతర జిల్లా అధికారుల తో, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భోజనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉగాది న ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయం గా చూశానని కలెక్టర్ అన్నారు. సన్నబియ్యం లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని అన్నారు. భోజన అనంతరం జిల్లా కలెక్టర్ రమావత్ పీర్య కుటుంబ సభ్యులకు శాలువాతో సన్మానించారు. స్వీట్స్ అందజేశారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్న బియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచా యతీ అధికారి యాదయ్య, తాసిల్దార్ తులసిరాం, ఎంపీడీవో విటల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11, 14 తేదీల్లో మహనీయుల జయంతులను జయప్రదం చేయండి

- అందోల్ ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపు
- అంబేద్కర్ జయంతి సందర్భంగా 14న జోగిపేటలో భారీ ర్యాలీ

**అందోల్, ఏప్రిల్09 (ప్రజాజ్యోతి):**

ఈ ఎప్రిల్ మాసంలో జరిగే మహనీయుల జయంతులను జయప్రదం చేయాలని ఏప్రిల్ 12 మహాత్మజ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14 భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని వాడ వాడల్లో వేడుకలు ఘనంగా నిర్వహించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడుతూ ఆ మహనీయుల ఆశయాలను కొనసాగించాలని, మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని అన్నారు. సామాజిక సంఘకర్త మహాత్మ జ్యోతిరావు పూలే, ప్రపంచ మేధావి బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను జయప్రదం చేయడం కోసం



కోసం ప్రజాసంఘాల ఐక్యవేదిక నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఏ మల్లేశం, డి విద్యాసాగర్, అనిల్, కరుణాకర్, పోచయ్య, తుడుం యాదయ్య, దుర్గయ్య, ప్రసాద్, అశోక్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో కి చిరు సత్కారం

**అందోలు, ఏప్రిల్09 (ప్రజాజ్యోతి)**

సంగారెడ్డి జిల్లాలో ఇటీవల జరిగిన ఎమ్మార్వోల బదిలీల్లో అందోలుకు నూతనంగా నియమితులైన ఎమ్మార్వో ఉమాశంకర్‌కు ప్రజాసంఘాల నాయకులు శాలువాతో చిరు సత్కారం అందజేశారు. గతంలో అందోల్ ఎమ్మార్వోగా పనిచేసిన విష్ణు సాగర్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో సిర్గాపూర్ నుంచి బదిలీ పై వచ్చిన ఉమాశంకర్ ఆందోల్ ఇటీవల ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు బుధవారం వారిని కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఉమాశంకర్ మాట్లాడుతూ ప్రజాసంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మీ అభిమానం ఆందోల్ ఎమ్మార్వోగా తాను నిర్వహించాల్సిన బాధ్యతలను మరింత పెంచుతుందని అన్నారు. కార్యాలయం ద్వారా ప్రజలకు సకాలంలో సేవలు అందజేయడంలో నిర్విరామ కృషి చేస్తామని అన్నారు. ఎమ్మార్వో ఉమా శంకర్ను సత్కరించిన వారిలో సిపిఎం అందోల్ డివిజన్ కన్వీనర్ డి విద్యాసాగర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మల్లేశం,



మాల మహానాడు టౌన్ అధ్యక్షులు పెండ గోపాల్, కర్ణాకర్, ప్రసాద్, దుర్గయ్య, మహేష్, సత్తయ్య, అశోక్, అనిల్ తదితరులు ఉన్నారు.

# పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేస్తాం పాలమాకుల పిఎసిఎస్ చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి

**నంగునూరు( ప్రజా జ్యోతి)**

మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆదేశానుసారం బుధవారం రోజు పిఏసిఏస్ పాలమాకుల సంఘం ఆధ్వర్యంలో బద్దిపడగ, దర్గపల్లి, జేపీతండా, నాగరాజుపల్లి, ఖానాపూర్,మైసంపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రేడ్ మొదటి రకంకుధర2320 /.రూపాయలు గాను, సాధారణ రకంకు 2300 గాను నిర్ణయించారు. అదనంగా సన్న రకం ధాన్యంకు 500 రూపాయలు చెల్లించటం జరుగు తుంది అని అన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారుల కుఅమ్ముకుండా కొనుగులు సెంటర్‌కు తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలి అని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పంట పొలాలు నీరు అందక ఎండి పోతున్న తరుణంలో గౌరవ మాజీ మంత్రివర్యులు హరీశ్ రావు గారి చొరవతో రంగనాయక సాగర్ నుండి కాళేశ్వరం జలాలు విడుదల



చేయడంతో రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకున్న హరీషన్నకు ఈ సందర్భంగా రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో సంఘ డైరెక్టర్లు సాదుల చంద్రమౌళి, గూగులోత్ జుంలాల్ మరియు పెంబర్ల నర్సింలు ఆయా గ్రామాల ఏ.ఈ. ఓ లు, కార్యదర్శులు సంఘం సిబ్బంది ,రైతులు, పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతిని అధికారులు అధికారికంగా నిర్వహించాలి

- ప్రతి అంబేద్కర విగ్రహానికి అధికారులే రంగులు వేపించాలి దళిత సంఘం నాయకులు రాజేశ్వర్

**తొగుట ఏప్రిల్ 09( ప్రజా జ్యోతి ):**



ఏప్రిల్ 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని అధికారులు అధికారికంగా నిర్వహించాలని దళిత సంఘం నాయకులు బోరం రాజేశ్వర అన్నారు బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి మరియు అధికారులు అంబేద్కర్ జయంతి వేడుకలు గ్రామాల్లో అధికారికంగా నిర్వహించి ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు రంగులు వేసి, మౌలిక సౌకర్యాలు సకాలంలో ఏర్పాటు చేయాలని వారు కోరారు. మండల కేంద్రాల్లో తప్పనిసరిగా అంబేద్కర్ జయంతిని ఏర్పాటు చేసి సభను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ జీవిత చరిత్రను అందరికీ అందే విధంగా నిర్వహించాలని తెలిపారు.

# గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 09 ( ప్రజా జ్యోతి )**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం కట్టబెట్టిన ప్రజలను మోసం చేసి నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్ డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచుతూ ఓటర్ల రుణం తీర్చుకుంటుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మోడీ ప్రభుత్వం పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరల పెంపును నిరసిస్తూ అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ చౌరస్తాలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముత్యాల యాదిరెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా సిపిఐ మహిళా సమాఖ్య నాయకురాలు కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించే ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం మనుగడ కొనసాగించలేదని మహిళల ఉసురు తగిలి కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరిసింగ్ నాయక్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, బికెఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు ధూపం నిరంజన్, పొన్నాల యాదగిరి, దవుల రాములు, గోపి, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్ నాయక్, మంగళ పల్లి రవి, మల్లేష్, బుజ్జ రాజు, రమేష్ నాయక్,మహిళా సమైక్య నాయకురాలు వట్టి నవనీత , చందన, సుజాత, దేవమ్మ, అనసూయ, ప్రియా, అన్నపూర్ణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఎస్ సి ఎస్ టి బి సి మైనారిటీ మహిళ అధ్యక్షురాలి గా రాజనోళ్ళ లక్ష్మి కి నియామక పత్రాన్ని అందజేశారు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి)**

ఉషోదయ టవర్స్‌లో ఉన్న ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఎస్ సి ఎస్ టి బి సి మైనారిటీ మహిళ అధ్యక్షురాలి గా రాజనోళ్ళ లక్ష్మి వారిని నియామించడం జరిగింది. ఈ కార్యక్రమం జాతీయ అధ్యక్షులు అవిజె జేమ్స్ ఆధ్వర్యంలో ఓ బి సి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య జాతీయ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బూదాల అమర్ బాబు,జనార్దన్ ఓ బి సి ఉపాధ్యక్షులు కె.అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు,మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ జహంగీర్ హుస్సేన్ మరియు రాష్ట్ర దళిత సంఘాల కళా మండలి నుండి కరాటే శంకర్ అధ్యక్షతన జరిగింది.దీనికి అధిక సంఖ్యలో మహిళ నాయకురాళ్ళు పాల్గొనడం జరిగింది.

# కన్గల్‌లో బర్డ్ ఫ్లూ పౌల్ట్రీ ఫాం వద్ద వైద్య శిబిరం

**- చర్యలు చేపట్టిన జిల్లా యంత్రాంగం**



తొగుట ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి ) :
తొగుట మండలం కన్గల్ గ్రామంలో గల మైనా లేయర్ కోళ్ల ఫామ్ లోని కోళ్లకు H5N1 ఏవియన్ ఇన్ఫ్లుంజా వైరస్ (బర్డ్ ఫ్లూ) నిర్ధారణ కావడంతో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సంభంధిత శాఖల అధికారుల తో సమన్వయ సమావేశం నిర్వహించి వ్యాధి విస్తరణ జరుగకుండా తీసుకోవలసిన చర్యలపై చర్చించి తగు ఆదేశాలు జారిచేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కోళ్ల ఫారం లో మొదటిసారి బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిందని బర్డ్ ఫ్లూ ప్రభావం ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా, మనుషులకు సోకకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల ఫామ్ లోని కోళ్లు అన్నింటినీ శాస్త్రీయ పద్ధతిలో భూమిలో పూడ్చివేయాలని అన్నారు. కోళ్ల ఫామ్ లో పనిచేసే వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. కిలోమీటర్ లోపు కోళ్లను గాని కోడిగుడ్లు గాని అమ్మకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల ఫామ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు రాకపోకలు జరగకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 8500404016 ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. 74 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉడకబెట్టిన కోళ్ల మాంసాన్ని కానీ గుడ్లను కానీ ఉడికిస్తే వైరస్ బతకదని అన్నారు. మనదేశంలో 120 డిగ్రీల సెంటిగ్రేడ్ కు పైన ఉడికించిన ఆహారాన్ని తీసుకోవడం సహజం గా జరుగుతుంది కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా 70 డిగ్రీ సెంటిగ్రేడ్‌కు పైగా ఉడికించి తినవచ్చని ఉడికించిన కోళ్ల మాంసం గాని కోడిగుడ్లను గాని తిని వాడడం వలన ఎలాంటి అపాయం జరగదని అన్నారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ పల్వాన్ కుమార్, సిఐ మల్లేష్ గౌడ్, డిపిఆర్ఓ రవికుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్, రెవెన్యూ, ట్రాన్స్పోర్ట్, అటవీ, పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి**
**- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



తొగుట ఏప్రిల్09 (ప్రజా జ్యోతి )
రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మీరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో సన్న ధాన్యం మరియు దొడ్డి ధాన్యాన్ని విక్రయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయిం చకుండా గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని వారు సూచించారు. ఏ గ్రేడు 2320 సాధారణం 2300 రూ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సన్న వరి ధాన్యానికి అదనంగా క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలను కల్పించాలని ఆయన తెలిపారు నీరు నీడ తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయశ్రీ ,ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపిఎం దాకయ్య, ఏఈఓ రేఖ, పంచాయతీ కార్యదర్శి తులసి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, సుకురి లింగం, దుర్గారెడ్డి, మైసయ్య యాదగిరి సత్తిరెడ్డి, దేవిక, రేకా, తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు త్వరలో పంట పొలాలకు నీరు అందిస్తాం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

రైతులకు త్వరలోనే సాగునీరు అందించడం జరుగుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రైతులకు తెలిపారు .మాకు జర మరో పంట కైనా నీరు కావాలని రైతులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. నెల రోజుల్లోపు పైప్ లైన్ ద్వారా నీరును రైతుల పంట పొలాలకు అందిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే అధికారతో మాట్లాడి పనులు పూర్తి చేస్తానన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి





**- గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

చేవెళ్ల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):
గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చేవెళ్ల పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డులో ఎస్సీ కాలనీలో సిఆర్ఆర్ నిధులు 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్కలపల్లి మల్లేష్, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలన లో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజ్ పనులు పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే సహకారంతో చేసుకుని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుదర్శన్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి పైండ్ల బాల్ రెడ్డి ఎర్రవల్లి నర్సింలు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా, మహమూద్, రవీందర్ గౌడ్, జగన్ గౌడ్ నరసింహులు దర్శన్ గౌడ్ సత్యం ఎర్రవల్లి రమేష్, శ్రీను, వెంకటయ్య యాదయ్య ఉస్మాన్, బషీర్, అజీమ్ సలీం, భిక్షపతి, పైండ్ల ప్రకాష్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ ధరలు వెంటనే తగ్గించాలి

**- అధిక ధరలతో పేదవాడి నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం**




చేవెళ్ల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):
పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో నియోజకవర్గ ఇన్చార్జ్ కె రామస్వామి అధ్యక్షతన సిలిండర్ల తో ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో పేదవాడి బతుకు అగమ్య గోచరంగా మారిందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి ఇబ్బందులు ఎదుర్కొం టున్న పేద, మధ్య తరగతి వర్గాల పై సిలిండర్ ధరను రూ. 50 పెంచి భారం మోపడం సరైంది కాదన్నారు. పెంచిన గ్యాస్ సిలిం డర్ ధరను తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల శ్రమను దోచుకుంటూ పెట్టుబడిదారీ వ్యవస్థ కొమ్ము కాస్తుందని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్, శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్ షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, శివ లలిత, సుగుణమ్మ, పెంటయ్య శ్రీకాంత్, యాదగిరి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు సులభంగా అమెరికా వీసా

**-గెహిస్ ఇమ్మిగ్రేషన్, ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్**




హైదరాబాద్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :
సంక్లిష్టమైన యూఎస్ వీసాను సులభంగా పొందాలనుకునే కళాకారులు, ప్రదర్శకులు, వినోద రంగ నిపుణులకు నిపుణులతో కూడిన సహాయాన్ని అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు గెహిస్ ఇమ్మిగ్రేషన్, ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ ప్రతినిధులు బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ కళాకారులు అమెరికాకు వెళ్లి ప్రదర్శనలు ఇవ్వాలని అనుకుంటారని, అలాంటి వారు వినోద వీసాల గురించి తెలుసుకోవడం తప్పనిసరి అన్నారు. అమెరికా పౌరులు కానివారు సంగీతం, చలనచిత్రం, టెలివిజన్, క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనల తో సహా వివిధ వినోద రంగాలలో చట్టబద్ధంగా ప్రదర్శన ఇవ్వడాని కి ఈ వీసాలు ఉపయోగ పడతాయన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మన ధ్యేయం రాజ్యాంగాన్ని మార్పులు చేస్తానంటే ఎట్టి పరిస్థితిలో ఒప్పుకోము

- కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- మోడీ పాలనలో సామాన్యులు బతికే పరిస్థితి లేదు
- కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్

కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :

రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమని రాజ్యాంగ మార్పులు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ తెలిపారు. ఏఐసిసి ఇచ్చిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమాన్ని బుధవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాలనీ రోడ్ నెంబర్ వన్లో ఉన్న గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జి పట్నం సునీత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఉజ్మా షాకీర్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమన్నారు. మహాత్మా గాంధీని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని అవమానిస్తూ కేంద్ర హోం మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. రాజ్యాంగపరిరక్షకులుగా ఉండాల్సిన మోడీ రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఈ




కార్యక్రమం తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి తీసుకెళ్తామన్నారు. సంవత్సరం పాటు కొనసాగుతుందని తెల్పి చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బి బ్లాక్ పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు ,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, దండగులు యాదగిరి, పుష్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మరియు డివిజన్ అధ్యక్షులు మరియు బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళ అధ్యక్షురాలు, కాంగ్రెస్ యూత్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, మరియు సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ మరియు బీసీ సెల్ నాయకులు, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో యువనేత వైపే అందరి చూపు



- డైనమిక్ లీడర్ గా చెరుగని ముద్ర వేస్తున్న రవీందర్ యాదవ్
- శేరిలింగంపల్లికి ఉప ఎన్నికలు తథ్యం అనే చర్చ
- అధిష్టానంకు అత్యంత సన్నిహితుడిగా ఉన్న రవీందర్ యాదవ్
- బీఆర్ఎస్ నుంచి అవకాశం ఇవ్వాలని పెరుగుతున్న డిమాండ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):

రాష్ట్రంలోని అతిపెద్ద నియోజకవర్గాల్లో ఒకటైనా శేరిలింగంపల్లి ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. త్వరలోనే బై ఎలక్షన్స్ వచ్చే అవకాశాలు న్నట్లుగా గుస గుస లాడుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కారు దిగి హస్తం కండువా కప్పుకున్న స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పై వేటు పడుతుందనే సంకేతాలు బలంగా వినపడుతున్నాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపుల కేసు సుప్రీంలో కొనసాగుతుంది. ఇప్పటికే వాదనలు పూర్తి అయ్యాయి. త్వరలోనే తీర్పు రానున్న నేపథ్యంలో ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై అనర్హత పడుతుందని, ఉప ఎన్నికలు తథ్యం అంటూ అన్ని పార్టీలు సిద్ధం అవుతున్నాయి. ప్రధానంగా బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్లోకి స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వెల్లడంతో ఆయనపై పోటీ చేసేది ఎవరూ అనే చర్చ



శేరిలింగంపల్లిలో మొదలైంది. యువనేతగా దూకుడు స్థానికంగా అందరి చూపు మాత్రం యువనేత వైపే మళ్లుతుంది. అధిష్టా నంకు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ వస్తున్న రవీందర్ యాదవ్ కు ఈ సారి అయినా అవకాశం దక్కేనా అని చర్చించు కుంటున్నారు. పదేళ్ళ అధికారంలో ఉన్నా ఎలాంటి అవకాశాలు ఇవ్వలేదు. అయినా పార్టీ కోసం పని చేసి, గెలుపుకు తన వంతు ప్రయత్నం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన లీడర్లు అధికారం కోల్పోగానే కండువాలు మార్చేశారు.ఎంతో మంది పార్టీని వీడినా.. అన్ని తానై రవీందర్ యాదవ్ పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకువెళ్తున్నారు. సొంత డబ్బును భారీ మొత్తంలో ఖర్చు చేస్తూ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తున్నారు. గతంలోనే అన్యాయం జరిగింది.

**కడవరకు సారుతోనే.. గులాబీ జెండా మా గుండెల్లో..**

నమ్మిన సిద్ధాంతం, అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితతో చివరి వరకు ఉంటానని చెబుతూ వస్తున్న రవీందర్ యాదవ్.. అవకాశం వస్తే పోటీకి సిద్ధం అంటున్నారు. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నుంచి రవీందర్ యాదవ్కు అవకాశం దక్కుతుందా.. అనే చర్చ విస్తృతంగా సాగుతోంది. అంతేకాదు. స్థానిక నాయకుడు, యువనేత కావడంతో కలిసి వస్తుందని,పార్టీని నమ్ముకున్న వారికి అవకాశం ఇస్తారని కొంత మంది బలంగా విశ్వసిస్తున్నారు.రవీందర్ యాదవ్కు అవకాశం ఇవ్వాల్సిందేనని మరికొంత మంది గట్టిగానే చెబుతున్నారు. అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తిని రేపుతోంది.

## బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం







చేవెళ్ల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):

బిజెపి పార్టీ చేపట్టిన బస్తి ఛలో అభియాన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని వీరయ్య ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల సమావేశాన్ని బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్ పాల్గొన్నారు. కార్యకర్తల ఉద్దేశించి వారు మాట్లాడుతూ... బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామానికి వెళ్లి బిజెపి ప్రభుత్వం దేశ రక్షణ కోసం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయాలన్నారు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రతాప్ రెడ్డి, ఓబిసి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు శర్వలింగం, అడెల్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, కృష్ణ గౌడ్, మల్లారెడ్డి, రాష్ట్ర ధార్మిక పరిషత్ నాయకులు కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి, జై శంకర్ ఇంద్ర సేన రెడ్డి, కృష్ణ, అంజి యాదవ్ బాల్ రెడ్డి, శ్రీకాంత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్, కరుణాకర్ ప్రవీణ్, దయాకర్, అభిలాష్, ధనుష్ రెడ్డి సందీప్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ భుజంగా రెడ్డి, భాస్కర్ జయసింహ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదు



కేశంపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు సిఐ నరహరి కేశంపేట మండల పరిధిలోని అల్వాల కొత్తపేట గ్రామాల లో ని కిరాణా షాపులలో తనిఖీలు నిర్వహించారు అదేవిధంగా ట్రాఫిక్ రూల్స్ కు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్ ఎస్ఐ నర్సింలు శెట్టి కానిస్టేబుల్ అశోక్ రెడ్డి ఆనంద్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ధరణి సమస్యలు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ (ప్రజాజ్యోతి )

ధరణి సమస్యలను పక్కా ప్రణాళికతో పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో ధరణి సమస్యలపై సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్ కలెక్టరేట్ సూపర్డెంట్లు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసు కోవాలన్నారు ధరణి దరఖాస్తులు పెండింగులో ఉన్న దరఖాస్తుల పై. వాటి పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కారం కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్డెంట్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా మైసమ్మ ద్వితీయ వార్షికోత్సవాలు

**- ఆలయంలో ప్రత్యేక పూజలు గావించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ దంపతులు**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం జింకుంట గ్రామ సమీపంలోని శ్రీ కనకాల మైసమ్మ ద్వితీయ వార్షికోత్సవాలను అంగరంగ వైభవంగా కనుల పండుగగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ దంపతులు ఆలయం వద్ద భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొని మైసమ్మ అమ్మవారికి కుంకుమార్చన అభిషేకం హెూమాన్ని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దంపతులు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గం అన్ని మండలాల ప్రజలు ఎల్లవేళలా సుభిక్షంగా ఉండాలని జీనుకుంట శ్రీ కనకాల మైసమ్మ వారిని దంపతులు కోరుకున్నట్టు ఆయన వ్యాఖ్యానించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క ఎన్ ఎస్ యూ ఐ నాయకులు కృషి చేయాలి**

**- తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**

కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. ఎన్ఎస్ యూ ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడిపిఎల్ చౌరస్తా లో విద్యార్థి నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ స్థాపకులు, భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చిత్రపటానికి పుష్పార్చన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్ ఎస్ యు ఐ 55 ఏళ్ల చరిత్రలో విద్యార్థుల హక్కుల కోసం సామాజిక సేవల కోసం ఎన్నో పోరాటాలు చేసింది. ఆ తత్వాన్ని అనుసరిస్తూ మనం యువతగా సమాజంలో మార్పు తీసు కురావాలి అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ మొదట విద్యార్థుల సమస్యలే పరిష్కారంగా ఏజెండాగా పెట్టుకొని పని చేస్తున్న కార్యకర్తలకు, విద్యార్థులకు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఎన్ఎస్యు ఐ సైనికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ చారిత్రాత్మక రోజున, విద్య, సమానత్వం, ప్రజాస్వామ్య ఆదర్శాల ద్వారా విద్యార్థులను శక్తివంతం చేయడానికి దివంగత ఇందిరా గాంధీ దృష్టి నుండి పుట్టిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా మేము జరుపుకుంటున్న అందుకు మాకు ఎంతో ఆనందం గా ఉంది అన్నారు. అలాగే అందరికీ సరసమైన, నాణ్యమైన విద్య కోసం



ఎల్లప్పుడు పోరాడుతూ భారతదేశ విద్యార్థుల గొంతుగా ఎన్ ఎస్ యు ఐ నిలుస్తుంది అని తెలిపారు. అలాగే, విద్యా రంగంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్.ఎస్.యూ.ఐ ఎల్లప్పుడూ ముందుండిందని, నిరుద్యోగ సమస్య, ఫీజుల భారం, విద్యా నాణ్యత వంటి అంశాలపై పోరాటం కొనసాగుతుందని గొల్ల జాన్ తెలిపారు. “ఎన్.ఎస్.యూ.ఐ ఒక్క రాజకీయ వేదిక కాదు, ఇది ప్రతి విద్యార్థి కోసం ఉన్న న్యాయ పోరాట వేదిక,” అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొంగునూరి కిషోర్ రెడ్డి, తెలంగాణ ఎన్ఎస్యుఐ నాయకులు కె.పృధ్వీ, ఎం.సాయి కిరణ్, అనూప్ ఉనియాల్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మౌనీష్ యాదవ్, ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్, సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బిల్లా, శ్రీశైలం యాదవ్, టోనీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించండి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత

**- గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు**

చేవెళ్ల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని దామరగిద్ద గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులో ప్రతి ఇంటి ఇంటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లి దండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ. ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం కోసం బడి ఈడు పిల్లలు బడి బయట పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న పిల్లల ను మన ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయించడానికి ఏప్రిల్ 4 తేదీ నుంచి ప్రతి రోజు ఉదయం పాఠశాల ప్రారంభానికి ముందు పాఠశాల స్వల్ప విరామ సమయంలో ఇంటింటికి తిరిగి గ్రామస్తులకు నాణ్యమైన విద్య పై భరోసా ఇస్తూ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో పంపేల తల్లిదండ్రులకు నచ్చజెప్పి ఒప్పించే ప్రయత్నం చేస్తున్నమని అన్నారు. బడిబాట కార్యక్రమం జూన్ మాసంలో ప్రారంభం అవుతుంది కానీ



అంతలోపే ఏప్రిల్ మే నెలలో పిల్లలు ప్రైవేట్ స్కూల్లో చేరుతున్నారని అంతకు ముందు నుంచి ప్రైవేట్ స్కూల్లో చదివే విద్యార్థులకు ఫీజులు కట్టించుకోవడంతో పాటు పుస్తకాలను కూడా సెలవుల్లోనే ఇస్తున్నారని తర్వాత వెళితే ప్రయోజనం ఉండదని పాఠశాలలో మూసే లోపే విద్యార్థుల ను నమోదు పెంచుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, పాఠశాల యూనిఫాం ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ ఆంజనేయులు, కిరణ్, సమజ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## ముజ్రా పార్టీని భగ్నం చేసిన ఎస్ఓటి పోలీసులు పుట్టినరోజు వేడుక పార్టీ ముసుగులో రేవ్ పార్టీ

మొయినాబాద్ ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండలంలోని ఎత్ బార్ పల్లి గ్రామ శివారులోని ఒక ఫామ్ హౌస్‌లో మంగళవారం రాత్రి సమయంలో నమ్మదగిన సమా చారం ప్రకారం పార్టీ నిర్వాహకులు గంజాయి, డ్రగ్స్, మద్యం, అశ్లీల నృత్యాలతో ముజ్ర పార్టీ నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్ఓటి పోలీసులు ఫామ్ హౌస్ పై రైడ్ చేయగా అందులో 7 మహిళలు 13 మంది పురుషులు అదుపులోకి తీసుకున్నారు ,అని స్థానిక సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్, రుక్మాన్ అనే వ్యక్తి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆ సందర్భంగా ముజ్రా పార్టీని నిర్వహించాలని, అతనికి పరిచయం ఉన్న లడ్డు అనే వ్యక్తితో గాంజా డ్రగ్స్ తీసుకురావడానికి ప్లాన్ చేసినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారందరూ వ్యాపారస్తులేనని తెలిపారు. పార్టీ జరుపుతున్న ప్రదేశంలో తనిఖీ నిర్వహించగా 70 గ్రాముల గంజాయి, 3లీటర్స్ లిక్కర్, 4బీరు, బాటిల్స్, బీజర్ బాటిల్స్,కండోమ్ ప్యాకెట్లు15, 6కార్లు,,మొబైల్ ఫోన్లు 25, ఓసిడి పేపర్ ప్లాంట్స్ ఉక్కా పాట్స్, ను సీజ్ చేయడం జరిగిందని సీఐ తెలిపారు. ఫామ్ హౌస్ యజమాని అబ్దుల్ బిన్ సమాచారం అందిందని రికార్డు పరంగా కూడా అతనే యాజమాని గా గుర్తించామని సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇలాంటి పార్టీలపై ఫామ్ హౌస్ ఓనర్ల లపై గతంలో కూడా అనేక కేసులు చేసి శిక్ష విధించి నట్లు సిఐ తెలిపారు. ఇప్పటికైనా మండల కేంద్రంలోని ఫామ్ హౌస్ ఓనర్లకు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అనుమతులు ఉండవని ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే తప్పకుండా చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేడు జరిగిన కేసులో బిఎన్ఎస్ కొత్త సెక్షన్ ప్రకారం 144 క్లాస్ టు బి.ఎన్.ఎస్ , వైలేషన్ చేసినందుకు 223,292,బి.ఎన్.ఎస్,మరియు గాంజా కలిగి ఉన్నందుకు 8 రెడ్ విత్ 20బి, క్లాస్ టు ఎ,25,29, ఎంపీపీ ఎస్ కింద కేసు నమోదు చేసినట్లు, మరియు లిక్కర్ కూడా కలిగి ఉన్నందుకు 34ఏ, ఎక్సైజ్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అందరి పైన కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు.

# పంచాయితీ రాజ్, రెవెన్యూ,మున్సిపల్,మిషన్ భగీరథ అధికారులతో సుదీర్ఘ సమీక్ష

- క్షేత్రస్థాయిలో పరిశీలనలు పారదర్శకంగా నిర్వహించాలి
- ప్రభుత్వ పథకాలను ప్రజలకంద చేయాలి
- మునిపల్ పరిధిలో 100శాతం పన్ను వసూలు చేయాలి
- జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు

**సంగారెడ్డి , ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**




కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయితీ రాజ్, రెవెన్యూ మున్సిపల్ మిషన్ భగీరథ అధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న వారి కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. మండల స్థాయిలో కుల,ఆదాయ పత్రాలు త్వరిత గతిన అందించాలన్నారు. ఏదైనా సందేహం ఉంటే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నెంబర్ 08455276155ను సంప్రదించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో వేగం పెంచాలన్నారు. వివిధ మండలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ది దారులకు అందించాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసిన లబ్ది దారులకు ప్రభుత్వం తరపున లక్ష రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న LRS పెండింగ్ పూర్తి చేయాలన్నారు. LRSలో దరఖాస్తు దారులకు ఫోన్ చేసి ప్రభుత్వం 25శాతం రాయితీ ఇస్తుందని ఈ నెల చివరి వరకు అవకాశం ఉందని దరఖాస్తు దారులకు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. వేసవిలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా చేసి ఏదైనా త్రాగు నీరు సమస్య ఉంటే ట్యాంకర్ ద్వారా నీరు అందించాలన్నారు. బోర్ మోటార్ రిపేర్ ఉంటే చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలన్నారు. మునిపల్ పరిధిలో 100శాతం పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు అందించాలని, కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీవోలు తాసిల్దార్లు ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు పారదర్శకంగా నిర్వహించాలి. మహిళా పెట్రోల్ బంక్ లకు స్థల పరిశీలన చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పడిన తాసిల్దార్ కార్యాలయం మున్సిపల్ కార్యాలయల కోసం స్థల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా,మండల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి,పిడి హౌసింగ్ చలపతి రావు,పిడి జ్యోతి, డిపిఓ సాయి బాబా, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, MPOలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి అమెజాన్ కంపెనీ సహకారం హర్షణీయం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

- గున్గల్ మోడల్ హైస్కూల్లో పునర్నిర్మాణ పనులు ప్రారంభం
- స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తే ప్రభుత్వ బడుల మరింత అభివృద్ధి
- ఫోర్త్ సిటితో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది
- నిరుద్యోగుల ఉపాధికై స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ

**యాచారం, మార్చి 09 (ప్రజాజ్యోతి):**



పాఠశాల అన్ని విధాల అభివృద్ధి చెందడంతో పాటు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు అమెజాన్ కంపెనీ సహకారం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. గుణగల్ మోడల్ స్కూల్లో సర్ఫ్ ఫౌండేషన్ ద్వారా పాఠశాల పునర్నిర్మాణ పనుల్లో భాగంగా కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, కిచెన్ గార్డెన్, సోలార్ ప్యానెల్స్ ద్వారా 20 సోలార్ల ఏర్పాటు, ప్లంబింగ్, ఎలక్ట్రిషన్, స్లాబ్ (రూఫ్) మరమ్మతులతోపాటు పెయింటింగ్ పనుల్ని బుధవారం ఎమ్మెల్యే రంగారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థుల సౌలభ్యం కోసం స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రాణించగలుగుతారని అన్నారు. పాఠశాల అభ్యున్నతికి సహకరిస్తున్న అమెజాన్ కంపెనీకి తమ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. పాఠశాలలో వసతులు మెరుగు పడడంతో 600 మంది విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడేందుకు దోహద పడుతుందని తద్వారా నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో 194 మోడల్ పాఠశాలలకు నిధులు కేటాయించారన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో గత ప్రభుత్వం కాలుష్య కాసారాలను ఉత్పన్నం చేసే పరిశ్రమలను తెచ్చేలా చూసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయుక్తంగా ఉండే పరిశ్రమల్ని తీసుకొస్తుందని అన్నారు. ఫోర్త్ సిటీతో ఈ ప్రాంతం ఆశాజనకమైన అభివృద్ధిని సాధిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటితో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పనకై స్కిల్ యూనివర్శిటి నిర్మాణం చేపడుతున్నారని పెర్కొన్నారు. కార్యక్రమంలో అమెజాన్ కంపెని డైరెక్టర్ ప్రవీణ్ బైడెన్, అమెజాన్ పండ్లు మేనేజర్ తాతాజి, ఓంకార్, తెలంగాణ మోడల్ పాఠశాలల అడిషినల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి, ఎంపిడిఒ నరేందర్ రెడ్డి, తహశిల్దార్ అయ్యప్ప, ఎంఈఒ పాండు రంగారెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి, గజ్జి రామకృష్ణ యాదవ్, నాయకులు శేఖర్ మామ, వరికుప్పల సుధాకర్, బిలకంటి శేఖర్రెడ్డి, మల్లారెడ్డి, మచ్చ లక్ష్మణ్, తల్లిదండ్రులు, పలువురు నాయకులతో తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి మెదక్ ఆర్డీవో రమాదేవి

**మెదక్ (ప్రజాజ్యోతి )**



ప్రభుత్వ సంక్షేమ బాలికల రెసిడెన్షి యల్ డిగ్రీ కళాశాలను మెదక్ ఆర్డీవో తనిఖీ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని మెదక్ ఆర్ డి ఓ రమాదేవి అన్నారు. మెదక్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మెదక్ బుధవారం ఆర్డిఓ రమాదేవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కిచెన్ షెడ్లను, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్‌లో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో బుధవారం షమ్స్ ఫంక్షన్ హాల్‌లో బి ఆర్ ఎస్ పార్టీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా అచ్చంపేట మండలంలోని లక్ష్మాపూర్, చెంచు పలుగు పలు తాండాల వివాహ మహొూత్సవాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పోలీస్ వాహనం రీల్స్‌పై స్పందించిన ఎస్పీ వైభవ్ గైక్వాడ్




**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి**

ఈగల పెంట పీఎస్ ఎస్ఐ వీరమల్లు మనవడు టిఫిన్స్ తెచ్చుకోవడానికి పోలీస్ వాహనాన్ని తీసుకెళ్లి రీల్స్ చేశాడని పోలీస్వాహనం దొంగతనం జరగలేదని ప్రభుత్వ వాహనాన్ని దుర్వినియోగం చేసినందుకు ఎస్ఐ వీరమల్లుపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఈ ఘటనకు సంబంధించి ఎవరిపై కేసు నమోదు చేయలేదని ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ అన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా ఏప్రిల్ 12న, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శోభాయాత్ర

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ రవితేజ స్కూల్ వెనకాల గల పురాతన దేవాలయం శ్రీ పబ్బ శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఏప్రిల్ 12వ తేదీన సాయంత్రం ఐదు గంటల నుండి హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర ప్రారంభ మవుతుందని విశ్వహిందూ పరిషత్ మరియు నాగర్ కర్నూల్ గణేష్ మంటపాల యువకమండలి సభ్యులు తెలియజేశారు.పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర హౌసింగ్ బోర్డ్ నుండి రాంనగర్ కాలనీ మీదుగా ఈదమ్మ గుడి, బొడ్రాయి నుండి ప్రధాన రహదారి వెంబడి సాగనున్నది అని నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ హైందవ బంధువులు మరియు అన్ని వ్యాపార సిండికేట్లు,అన్ని కుల సంఘాలు అందరూ పాల్గొని ఈ హనుమాన్ విజయోత్సవ శోభా యాత్రను విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- గ్రామీణ ప్రాంతాల్లో తలెత్తే సమస్యలకు సత్వర న్యాయం
- మండల్ సర్వీస్ కమిటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ సిరి సౌజన్య



నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ సిరి సౌజన్య అన్నారు.బుధవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో జాతీయ,తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ లక్ష్మి శారద,జిల్లా కార్యదర్శి జితేందర్ ఆదేశాల మేరకు లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ సిరి సౌజన్య ఆధ్వర్యంలో""ఇందిరా క్రాంతి పథకం"గ్రామైక్య సంఘం ద్వారా మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సును ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామీణ ప్రాంతాల్లో భారత న్యాయ చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని, గ్రామైక్య సంఘం ద్వారా ద్వాక్రా గ్రూప్ సభ్యులు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా అందించే న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా భూతగాదాలు,భార్యభర్తల మధ్య వివాదాలు,బాల్య వివాహాలు, తండ్రి ఆస్తిలో ఆడపిల్లకు సమానం వాటా చట్టం, బాల కార్మికుల వ్యవస్థ, ఫోక్సో చట్టం, ఎఫ్ఐఆర్, షీటీం, వినియోగదారుల ఫోరం(కన్జ్యూమర్), ఇతరాంత్ర చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో తలెత్తే చట్టపరమైన సమస్యలను లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా పరిష్కరించుకుని సత్వర న్యాయం పొందాలనీ సూచించారు. కార్యక్రమంలో లీగల్ సర్వీస్ కమిటీ న్యాయ వాదులు శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్,స్వరూపారాణి,రాజు నాయక్, ప్రభుత్వ న్యాయవాది ఏజీపీ సుధాకర్,న్యాయవాదులు సాయిరాం,రవి నాయక్ మరియు "ఇందిరా క్రాంతి పథకం (ఐకెపి) ఏపీఎం గౌరీ శంకర్,సిసి ప్రవీణ్,మండల్ లీగల్ సిబ్బంది అంజయ్య,అరుణ,శ్రీనివాస్,అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈ నెల 27 తేదీన వరంగల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ మహాసభ

- బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ మహాసభను విజయవంతం చేయాలి
- బిఆర్ఎస్ పార్టీ హనుమంతు నాయుడు ఏర్పాటుచేసిన బిఆర్ ఎస్ పార్టీ నాయకుల సమావేశముకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి
- వరంగల్లో జరగబోయే సభకు ప్రతి కార్యకర్త తరలి రావాలి



గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 09 :

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలు మాజీ పార్టీ నాయకుల గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ బాస్ హనుమంతు నాయుడు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరైన అనంతరం మాట్లాడుతూ. ఈ నెల 27వ తారీఖున వరంగల్లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ మహోత్సవంలో విజయవంతం కావాలంటే ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో ఈ కార్యకర్త సమావేశ మయ్యి ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని 10 సంవత్సరాలలో కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధిని బట్టి ప్రతి గ్రామంలో ప్రతి వ్యక్తుల్లో కేసీఆర్‌ను ఎవరు కూడా మర్చిపోలేదు రాబోయే రోజుల్లో కచ్చితంగా మన పార్టీ మళ్లీ వస్తుంది ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చే విధంగా కేసీఆర్ న్యాయం చేశాడని నమ్మకం విశ్వాసం కలిగి ఉండాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తెలపడం జరిగింది. కాబట్టి ఈ నెల 27 తారీఖున జరగబోయే మహాసభను విజయవంతం చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పోషకాహారంతో ఆరోగ్యం పదిలంలి సిడిపిఓ సరోజిని.



నర్వ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :-

పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని సిడిపిఓ సరోజినీ పేర్కొన్నారు. పోషణ పక్షము వారోత్సవాల సందర్భంగా బుధవారం ఉందేకోడు గ్రామంలోని 3వ అంగన్వాడి సెంటర్ నందు పోషణ పక్షము వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీల ను, బాలింతలను, మహిళలను కలిపి సమావేశం ఏర్పాటు చేశార. ఆరోగ్యం, పోషణ ప్రాముఖ్యతను రోజువారి కార్యక్రమంలో సక్రమంగా నిర్వహించుకోవాలని సూచించారు. వ్యాధుల బారి నుండి రక్షించు కోవాలన్న, శారీరక, మానసిక పెరుగుదలకు పోషకాహారం ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. దీర్ఘకాల అనారోగ్యంతో బాధపడు తున్నప్పుడు, పోషకార లోపానికి గురైనప్పుడు ఎటువంటి పోషకాహారం తీసుకోవాలో అందరికీ తెలిసి ఉండడం చాలా అవసరమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పోషకార విషయంలో సరైన శ్రద్ధ వహించకపోతే వారికి పుట్టే బిడ్డలు తక్కువ బరువుతో పుట్టడం వలన తరచు అనారోగ్యాలకు పోషణ లోపానికి గురయ్యే అవకాశం ఉంటుందన్నారు.అలాగే బాలింతల కు కూడా పోషకాహారం చాలా అవసరమని శరీరానికి శక్తిని సమకూర్చే ఆహార పదార్థాలైన ధాన్యాలు, చిరుధాన్యాలు శరీరాన్ని రక్షించే ఆహారం ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. చాలామంది స్త్రీలు కిశోర బాలికలు రక్తహీనతతో బాధ పడుతుంటారని, ఈ రక్తహీనత నివారణకు ఐరన్ ఎక్కువగా లభించే ఆకుకూరలు, ఎండిన పండ్లు, నువ్వులు, రాగులు మొదలగు ఆహారం తీసుకోవాలని సిడిపిఓ సరోజినీ తెలిపారు.ఈ సమావేశంలో గౌరవ సూపర్వైజర్ మహేశ్వరి, నీతి అయోగ్ నర్వ మండల కోఆర్డినేటర్ బాలాజీ, జ్యోతి, పోషణ్ ట్రాకర్ కోఆర్డినేటర్ రాజేష్ కుమార్, ఏ ఎన్ ఎం నరసమ్మ ,బాలింతలు, మహిళలు,ఆశా కార్యకర్తలు, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు అనురాధ, సుశీల, బాలమణి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

-వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి



తాండూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి:-

తాండూరు మండలం సిరిగిరి పెట్ గ్రామానికి చెందిన వీరేశం తన భార్య పుష్పమ్మ కుమారుడు ఉదయ్ కుమార్‌తో పాటు వేరుగా ఉంటున్నాడని పోలీసులు తెలిపారు. మద్యం తాగే అలవాటు ఉండ టంతో మద్యం మత్తులో బట్టలు ఆరవేసే వైరుకు ఉరివేసు కొని చని పోయినాడని మృతుడి తండ్రి ఈశ్వరప్ప కరన్ కోట్ పోలీ సులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై విఠల్ రెడ్డి చెప్పారు. తన కుమారుడు వీరేశం విపరీతంగా మద్యం సేవిస్తూ ఖాళీగా తిరుగు తున్నాడని తాగిన మైకంలోనే జీవితం పై విరక్తి చెంది రాత్రి సమయంలో ఉరి వేసుకుని చనిపోయినాడని తన కొడుకు మరణం పై తనకు తన కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల గడవు ఈనెల 14 వరకు

- ఎంపీడీఓ విజయ్ కుమార్



బషీరాబాద్ ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి

రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్ అప్లికేషన్ ఈనెల 14 వరకు ఉందని ఎంపీడీవో విజయ్ కుమార్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో ఇంకా ఎవరైనా అప్లికేషన్ చేసుకోని వాళ్ళు ఉంటే ఈనెల 14 వరకు ఆన్లైన్లో అప్లికేషన్ చేసు కోవాలని పేర్కొన్నారు. 9 తారీకు వరకు రాజీవ్ యువ వికాసం పథకంకు ఆన్లైన్ అప్లికేషన్ చేసుకొని ఎంపీడీవో కార్యాలయంలో అందించిన దరఖాస్తులు సుమారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కలిపి మొత్తం 510 అప్లికేషన్ వచ్చాయని అన్నారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయి రూపాయలు నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుంది దీనిలో సబ్సిడీలు తక్కువ వడ్డీ రుణాలు ఉంటాయి ఈ లాభాలు స్వంత వ్యాపారం యువత స్వతగా చిన్న వ్యాపారలు పరిశ్రమలుతో అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.

## నేడు తైబజార్ బహిరంగ వేలంపాట

బొంరాస్ పేట ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి:

బొంరాస్ పెట్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఆదివారం జరిగే వారాంతపు కూరగాయల సంత 2025-26 సంవత్సరానికి సంబంధించి తైబజార్ బహిరంగ వేలంపాట ఈనెల 10న గురు వారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించడం జరుగు తుందని పంచాయతీ కార్యదర్శి వెంకటరావు ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వేలం దారులు ముందుగా తైబజార్ డిపాజిట్ సొమ్ము రూ రూపాయలు 1500 చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పేరుగొన్నారు.

## సజావుగా కొనసాగుతున్న 'పది' మూల్యాంకనం 32.63 శాతం పూర్తి డిఇఓ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి



జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల మూల్యాంకన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సజావుగా కొనసాగుతుందని 32.63 శాతం ప్రక్రియ పూర్తి అయిందని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కొనసాగుతున్న పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను ఆయన పరిశీలించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన సుమారు 1,3,4461 విద్యార్థుల పేపర్లు ఈ నెల 15వ తేదీ నాటికి మూల్యాంకన ప్రక్రియలు పూర్తి అయిందని గదుల్లో జరుగుతున్న మూల్యాంకనం ప్రక్రియను ఆయన పరిశీలించి అత్యంత జాగ్రత్తగా చేయాలని అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. బుధవారం మూల్యాంకనం మూడో రోజుకు రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 6761, హిందీ 6089, ఇంగ్లీష్ 4144, లెక్కలు 7175, ఫిజికల్ సైన్స్ 8331, బయోసైన్స్ 5098, సోషల్ 5908 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డిఇఒ రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం వరకు మొత్తం 43898 పేపర్లు మూల్యాంకనం అయ్యిందని అత్యంత పకడ్బందీగా జాగ్రత్తగా మూల్యాంకనం ప్రక్రియను సజావుగా జిల్లాలో సజావుగా జరుగుతుందని డిఇఓ తెలిపారు కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఏసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, యాదగిరి కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు లతా దేవి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతుల నష్టపరిహారం చెక్కులు

**- ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

తాండూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి:-



వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం హకీంపేట, లగచర్ల లకు సంబంధించిన రైతులు స్వంత పట్టా భూములు కలిగిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే దఫాలో ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులందరికీ కూడ ఒక ఎకరాకు 150 గజాల చొప్పున ఇంటి స్థలం, అర్హత మేరకు ఇంటికి ఒక ఉద్యోగం, ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.ఎకరంలోపు ఎంత తక్కువ భూమి కలిగి ఉన్నప్పటికీ అట్టి రైతులకు 75 గజాల ఇంటి స్థలం కేటాయించడం జరుగుతుందని చెప్పారు. దుద్యాల మండలం, హకీంపేట, లగచర్లలో 30 మంది రైతులు 29 ఎకరాల 22 గుంటల భూమిని బహుళార్థసాధక పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు స్వయంగా వచ్చి సమ్మతి తెలిపారని వెల్లడించారు. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద రూ 5 కోట్ల 91 లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ కిషన్, ఆయా మండలాలకు చెందిన రైతులు ఉన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో పుట్టబోయే బిడ్డ కడుపులోనే మృతి

**- శిశువు కదలికల కోసమే స్కానింగ్ తీయమన్నామని చెప్పిన వైద్య సిబ్బంది**

**- గర్భిణీ మహిళను ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాలని ఉచిత సలహా**

తాండూరు ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :-



వికారాబాద్ జిల్లా తాండూరు మాతా శిశు హాస్పిటల్లో పురిటి నొప్పులతో వచ్చిన గర్భిణికి కడుపు కోత మిగిల్చారాన్ని అక్కడి వైద్యులపై బంధువులు ఆరోపణలు గుప్పించారు. ప్రసవం చేయాల్సిన వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గర్భంలోనే శిశువు మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులోని మాత శిశు ఆసుపత్రిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు వైదుల నిర్లక్ష్యమే కరణం అంటూ బంధువులు ఆరోపిస్తూ భోరుమని విలపించారు. వివరాల్లోకి వెళ్తే తాండూరు మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన ఆశమ్మ భర్త లాలప్పలకు వివాహం జరిగిన 9 సంవత్సరాల తరవత మొదటి సరిగా గర్భం దాల్చింది.దీంతో ఆ కుటుంబ సభ్యులు సంతోషంతో మునిగి పోయారు. ఈ క్రమంలోనే గత 9 నెలలుగా గర్భిణీ మహిళా ఎన్నో ఆశలతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంది. అయితే గత నెల 24న ఆమెకు కాన్పు కోసం సమయ మిచ్చినట్లు బాధితులు తెలిపారు. వైద్యులు ఇచ్చిన సమయం ముగియడంతో బుధవారం రోజు వేకువజామున పురిటి నొప్పులు అధికం కావడంతో తాండూరు పట్టణ శివారులోని మాత శిశువు ఆసుపత్రికి తరలించారు. ఉదయం ఆశమ్మను చూసిన వైద్య సిబ్బంది, ఆశమ్మకు స్కానింగ్ తీయాల్సిన అవసరం ఉందని వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు బంధువులు గుర్తు చేశారు. ఆసుపత్రిలో ఉన్నస్కానింగ్ సెంటర్ అత్యవసర సమయం ఉన్నప్పటికీ ఉదయం 10 గంటల తరువాతనే పని చేస్తుందని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో దిక్కుతోచని స్థితిలో నిండు గర్భిణీ స్త్రీని పట్టణంలో ని ఓ ప్రయివేట్ స్కానింగ్ సెంటర్ కు తరలించినట్లు చెప్పారు. ప్రయివేట్లో స్కానింగ్ సెంటర్లో చూయించగా గర్భంలో ఉన్న శిశువు అప్పటికే మృతి చెందినట్లుగా రిపోర్ట్ వచ్చిందనే తెలియడంతో ఒక్కసారిగా మనో వేదనకు గురయ్యారు. తీరా మాత శిశువు ఆసుపత్రికి వచ్చి వైద్యులకు చూయించగా, వైద్యులు కూడా ఆ రిపోర్ట్ను చూసి గర్భంలో ఉన్న శిశువు మృతి చెందినదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. 9 సంవత్సరాల తరవాత సంతానం కల్గిందని సంతోషంతో ఉన్న కుటుంబంలో దుఃఖం మిగిల్చిందని వాపోయారు.ఏది ఏమైనా వైద్యుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనిపించడంతో పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

## దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి ఎస్సై అరవింద్

మోమిన్ పేట్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి



గ్రామాలలో ప్రజలు దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసు కోవాలని ఎస్సై అరవింద్ అన్నారు బుధవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో ప్రభు కాలనీలో గ్రామాలలో జరుగుతున్న సైబర్ నేరగాళ్ల దొంగతనాల గురించి అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో దొంగతనాలు జరగ కుండా ప్రజలు జాగ్రత్త పడాలని ఆయన అన్నారు గ్రామంలో ప్రజలు అందరు కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు సైబర్ నేరగాలతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు మైనర్ విద్యార్థులకు బైకులు ఇవ్వకూడదని ఎలెమెంట్ లేని వాహనా లు నడపకూడదని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ బృందం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



బొంరాస్ పేట్ ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి:

బొంరాస్ పెట్ మండల కేంద్రం లో బుధవారం రోజు ఎస్సి కాలని లో రాష్ట్ర ప్రణాళిక నిధుల నుండి గ్రామీణ రహదారుల నిర్మాణం కోసం కేటాయించిన నిధులు పది లక్షల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మాణపనులను స్థానిక నేతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జిల్లా గ్రంథాలయాల చైర్మన్ రాజేష్ రెడ్డి, పిఎసి ఎస్ చైర్మన్ జయకృష్ణ,మండల అధ్యక్షులు నర్సింలు గౌడ్ ,బట్టల మైనోద్దీన్, వీరేశం, ప్రకాశం గౌడ్, బలిజ,మల్లేష్ కుమ్మరి కాశప్పా, చిన్న బాబా,పుట్టి నర్సింలు, అఫ్జర్ , దప్పు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో వస్త్ర దాన కార్యక్రమం

**- కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా వనస్థలిపురంలోని వృద్ధాశ్రమంలో రెడీ టు సేవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు కాట విజయ గౌడ్ సహ కారంతో కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు, అనంతరం వారితో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపు కున్నారు. మరియు వృద్ధాశ్రమానికి వారి యొక్క సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శంకర్ గారు,శివ నేత, బిజెపి కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## యెన్నెపల్లి రోడ్డు జెపిఎల్ ఫంక్షన్ హాల్ ఎదురుగా వెలగని వీధి దీపాలు

**– నిత్యం వాహనాలు రద్దీగా తిరిగే ప్రదేశం**

**– ప్రజల సమస్యలు గాలికి వదిలేసిన అధికారులు**

మొయినాబాద్ ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)



నిత్యం రద్దీగా తిరిగే రహదారి వెలగని వీధి దీపాలు పట్టించుకోని అధికారులు, మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్నెపల్లి రోడ్డు జెపిఎల్ ఫంక్షన్ హాల్ ఎదురుగా వెలగని వీధి దీపాలు, గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగక పోవటం, ప్రజలు అధోలన చెందు తున్నారు, ప్రజల సమస్యలు గాలికి వదిలేసిన అధికారులు అని మండిపడుతున్నారు, ఇంటి పన్ను కట్టకపోతే ఇంటికి తాళం వేసిన అధికారులు, మరి ప్రజల సమస్యలు పట్టించుకోరా, ఇంటి పన్ను వసూలు చేసే శ్రద్ధ కొంచెం అయినా ప్రజల సమస్యల పైన పెట్టాల ని, ఇంతకు ముందు హిమాయత్ నగర్ చౌరస్తా దగ్గర నుండి మహిళలు కాలినడకతో వచ్చేవాళ్లు, వీధి దీపాలు లేక పోవడంతో మహిళలు అధికారులపై మండిపడుతున్నారు, ఇకపైన అయినా వీది దీపాలు పెట్టించాలని, యెన్నెపల్లి గ్రామంలో దోమల బెదడ ఎక్కువ ఉండడంతో దోమల మందు కొట్టించాలని, గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్ కోరారు,

## పి. జె.కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**–ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ కె.నరసింహ.**





కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి)

వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లటి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా పి. జె. కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కైలాష్ హిల్స్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట సిఐ విచ్చేసి చలి వేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, ఎస్. ఐ.అప్పా రావు మాట్లాడుతూ యువత సమాజిక సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలి అని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని పిజి కుటీరం ఫౌండేషన్ సభ్యుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వాసాల సాయితేజ, ముత్యపాగ శ్రీశైలం, నామా మోహన్, శ్రీకాంత్, ప్రవీణ్ రెడ్డి, దుర్గాతో పాటు ధాత రంజిత్ రెడ్డి, స్థానిక విలేకరులు వాసాల బాలరాజ్, ఎల్లంపల్లి నర్సింహులు, రాగాల ఆనంద్, జెల్ల శివ, గోపిశెట్టి అనిల్, సోమి రెడ్డి, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**– రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మాధవరెడ్డి**

**– రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**

చేవెళ్ల ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):




రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మాధవరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగ, జిల్లా కార్యదర్శి ఎం ప్రభు లింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుభాన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయాలని రైతు భరోసా నిధులు విడుదల చేయాలని 57 ఏళ్లు నిండిన రైతులకు వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని స్వామినాథ కమిషన్ సిఫారసు మేరకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. రైతుల కు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకం అమలు చేయాలని కిసాన్ సమృద్ధి నిధిని పెంచాలని మద్దతు ధరలకు గ్యారెంటీ చట్టం కల్పించాలని జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ప్రకటించి ప్రస్తుతం ఉన్న వ్యవసాయ మార్కెట్లను తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాలను ఉపశమించుకున్నారని వారి సందర్భంగా కోరారు. అనంతరం డిఆర్ఓ సంగీత కు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బక్కని మల్లేష్, గుండాల శివుడు, బాల్ రెడ్డి, చల్ల నారాయణరెడ్డి, అంజయ్య వెంకన్న నర్సింలు, శ్రీనివాస్ నాయక్ నరసింహారెడ్డి చతుర్ నాయక్, ఎండి హుస్సేన్ బాలరాజు మహిళా రైతులు రేఖ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన 26 బీసీ కులాలను చేర్చడం హర్షనీయం

**– తొలగించిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ**

**– రాష్ట్ర విభజన తర్వాత గత సీఎం కేసీఆర్ అన్యాయంగా తొలగించారు**

హైదరాబాద్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొలగించిన 26 బీసీ కులాలను బీసీ జాబితాలో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వానికి బీసీ కమిషన్ సిఫార్సు చేయడం పట్ల తొలగించిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ నిజాం పాలన నుండి కొన్ని దశాబ్దాలుగా తెలంగాణాలో కొన్ని ఆంధ్ర ప్రాంతానికి చెందిన అణగారిన బీసీ కులాలు తమ జీవనం కొనసాగిస్తున్నాయని, ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తరతరాలుగా తెలంగాణాలో నివసిస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన అత్యంత వెనుకబడిన 26 బీసీ కులాలను సీఎం కెసిఆర్ వివక్షపూరితంగా తెలంగాణ బీసీ కుల జాబితా నుండి తొలగించి అన్యాయం చేసాడని ఆరోపించారు. తొలగించిన 26 బీసీ కులాల ప్రజలు గత 10 సంవత్సరాల నుండి విద్య, ఉపాధి, ఉద్యోగ పరంగా తీవ్రంగా నష్ట పోయారని అయన తెలిపారు. ఈ విషయంపై పలు మార్లు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనిపై వారు స్పందించి బీసీ కమిషన్కు లేఖ రాశారని పేర్కొన్నారు. తొలగించిన 26 బీసీ కులాల డేటాను బీసీ కమిషన్ సేకరించి బుధవారం తెలంగాణ ప్రభుత్వానికి సిఫారసు చేసిందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులకు ఆళ్ల రామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మేనిఫెస్టోలో పొందుపరిచిన ఫార్మాసిటీని రద్దు చేయాలి

**– సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహా**

**– భూములకు కంచె వేయడం ఉపసంహరించుకోవాలి**

**– హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులకు వినతి**

యాచారం, మార్చి 09 (ప్రజాజ్యోతి):



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మానిఫెస్టోలో పొందుపరిచిన ఫార్మాసిటీని రద్దుచేసి రైతుల భూములు రైతులకే ఇస్తామన్న హామీని సీఎం నిలబెట్టుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములకు కంచె వేయడం ఉపసంహరించు కోవాలని కోరుతూ బుధవారం సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్లో పోలీసులకు వినతి అందజేశారు. అనంతరం నరసింహ ఇతర నాయకులు మాట్లాడా రు. ఫార్మా భూ బాధిత రైతులకు ప్లాట్లు సర్టిఫికెట్లు మాత్రమే ఇచ్చి ప్లాట్ల కేటాయింపులు చూపకుండా భూములు కోల్పోయిన రైతులకు ఇదిగో అదిగో త్వరలోనే ప్లాట్ల స్థలాలు అంటూ చేస్తున్న కాలయాపన మాను కోవాలన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్ల కేటాయింపులు చూపకుండా అక్రమంగా పోలీసు బలగాలతో అధికార యంత్రాంగం కంచె వేయడాన్ని సిపిఎం పార్టీగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నామని ప్లాట్లు కేటాయి ంచే వరకు వ్యవసాయ భూముల్లోకిపోలీసులు అధికారులు రావద్దన్నారు. ఫార్మాసిటీలో పిఓటి యాక్ట్ కింద పెండింగ్లో పెట్టిన రైతులకు నష్టపరి హారం రాలేదని అయినా వారి భూములకు కంచ వేస్తున్నారని ప్రశ్నిం చారు. రైతుల పేర్లు నిషేధిత జాబితానుంచి తొలగించకుండా కోర్టు ఆర్డర్ను దిక్కరించి రైతులందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్నా రన్నారు. అర్హులందరికీ 2013 చట్టం ప్రకారం న్యాయం చేయడంతో పాటు పున రావాసం చట్టం కింద వారికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ దంతుక పెద్దయ్య, మండల కమిటీ సభ్యులు ముచ్చర్ల లాజర్, ఆలంపల్లి జంగయ్య, గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం కుమార్, అలంపల్లి పెంటయ్య, పార్టీ నాయకులు గడ్డం యాదగిరి తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

# బిజెపి పార్టీకి రాజీనామా కటకం నర్సింగ్ రావు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

నేను 1978 సం.లో ఆర్ఎస్ఎస్‌లో బాల స్వయం సేవక్ గా ప్రారంభమైన నా సామాజిక జీవితం 1980 సం. నుండి క్రియాశీల స్వయం సేవక్ గా సంఘంలో అనేక భాధ్యతలు వహిస్తూ అదనముగా 1982 సం. నుండి ఏబీవీపీ, బీజేపీ లాంటి సంస్థలలో క్రియాశీలకంగా, ఎన్నికలలో, ఉద్యమాలలో, అనేక ప్రాంతాలలో పాల్గొన్నాను. బండారు దత్తాత్రేయ, టైగర్ నరేంద్ర, బద్ధం బాల్ రెడ్డిలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉంటూ వారి ఎన్నికలలో క్రియా శీలకంగా పని చేస్తూ రాష్ట్ర, జాతీయ ఉద్యమా లలో పాల్గొంటూ, అందరి మన్ననలను పొందుతూ అటు ఆర్ఎస్ఎస్, బిజెపి శ్రేణులతో మమేకమై పని చేశాను. 1980 సం. నుండి 2016 సం. వరకు ఎప్పుడూ కూడా పార్టి సభ్యత్వం లేకుండానే పని చేశాను. కాని 2016 సం.లో డా. లక్ష్మణ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నప్పుడు పార్టి యొక్క సభ్యత్వంతో క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండి, రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షులు కాటం నర్సింహ్మా యాదవ్ నేతృత్వంలో నేను రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శిగా 2017 నుండి 2020 వరకు పనిచేశాను. నాకు ఇచ్చిన పనిని నిష్ఠగా, నిబద్ధతతో, నిరంతరం ఎలా చేయగలనో చాలా మంది రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు తెలుసు. కానీ పార్టిలో ఈ మధ్య కాలంలో జరుగుతున్న పరిణామాట మీరు తీసుకుంటున్న రాజకీయ నిర్ణయాలు, అవలంబిస్తున్న పద్ధతులకు నా మనసు తీవ్రంగా కలత చెందింది. నేనే కాదు రాష్ట్రం గత 10, 20, 30, 40 సంవత్సరాలుగా పార్టీ కోసం అన్నింటిని త్యాగం చేసి ఇల్లు, వదిలేసి, చదువు సంధ్య వదిలేసి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ కూడా పార్టీ కోసం, దేశం కోసం, ధర్మం కోసం పని చేసిన వాళ్ళను కూడా పట్టించు కోకుండా, పార్టి పదవులు కూడా ఇవ్వకుండా



వాళ్ళ ఆత్మ గౌరవాన్ని కించపరచడం ఇబ్బందికర పరిస్థితులు కలుగ జేయడం సరియైన పద్ధతి కాదు అని నాకు అనిపించింది. అంతే కాకుండా ముఖ్యమైన బిసి నాయకులను ఎదగకుండా చేయడం ఒక పద్ధతి ప్రకారం కుట్ర జరుగుతుంది. వాళ్ళ ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కించ పరచే విధంగా అనేక సంఘటనలు జరిగినవి, జరుగుతున్నవి. ఇంకా పార్టీలో జరుగుతున్న అనేక విషయాలు, సంఘటనలు చూసి, విని నాలాంటి వ్యక్తులకు మనసు. పెట్టి పని చేయడం సాధ్యమవ్వడం లేదు. కావున నేను చాలా రోజుల 2024 పార్లమెంట్ ఎన్నికల నుండి పార్టీ క్రియాశ్రీలమైన సంస్థాగతమైన విషయాలకు దూరంగా ఉంటూ చాలా సార్లు నా మనస్సును నేను ప్రశ్నించు కున్నాను. ఇక నేను పార్టీలో కొనసాగలేను అనే నిర్ణయానికి వచ్చి పార్టికి శారీరకంగా, మానసికంగా దూరం కావాలని నిర్ణయానికి వచ్చాను. పార్టీ క్రియాశీల సభ్యత్వానికి "రాజీనామ" ను సమర్పిస్తున్నాను. ఇది నేను మనస్ఫూర్తిగా తీసుకున్న నిర్ణయం. భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేసిన పత్రని నాంపల్లి రాష్ట్ర కార్యాలయ సెక్రటరీ ఉమా శంకర్ కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలిపారు.

# ధరల పెంపుతో పేద ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి. కిషన్**

**- పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని సిలిండర్లతో నిరసన**

యాచారం, మార్చి 09 (ప్రజాజ్యోతి):

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు తుర్కయంజాల్‌లో వంట గ్యాస్ సిలిండర్ తో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కమిటీ సభ్యులు, మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఇబ్బడి ముబ్బడిగా నిత్యవసర వస్తువుల ధరల పెంపుతో కేంద్రం ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ, సబ్సిడీయేతర వినియోగదారుల పై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తువుల ధరలపై కూడా పడుతుందని ఆవేదన




వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతూ వారి కొనుగోలు శక్తి క్షీణించిందనీ ఈ క్రమంలో ఇలా ధరలు పెంచుకుంటూ పోతే ప్రజల జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రతిఘటించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ, ఇల్లూరి భాస్కర్, బడుగు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నగర్ కాలనీ ఆదర్శంగా తీసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**- ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి**

అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)

ఎవరో వస్తారని ఏదో చేస్తారని కళ్ళలో ఒత్తులు వేసుకుని ఎదురు చూడకుండా సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సొంత నిధులను వెచ్చించి నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, ఇతర కాలనీ వాసులు సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఆదర్శంగా తీసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హయత్ నగర్ డివిజన్ సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సొంత నిధులు వెచ్చించి సుమారు 3.90 లక్షల రూపాయల వ్యయంతో 24 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం.నవజీవన్ రెడ్డి,సూర్య నగర్ కాలనీ అధ్యక్షులు అనంతల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని నేర రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. దశలవారీగా సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తామని,దీని పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో ఎక్కడ దొరికిపోతామోనని దొంగతనాలు చేయడానికి నేరస్తులు జంకుతున్నారన్నారు. అన్ని కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలకు చోటు ఉండదన్నారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, కొన్ని సందర్భాల్లో నేరం చేయని వారు సైతం కేసులో ఇరుక్కునే అవకాశం ఉంటుందని, అలాంటి సమయంలో సీసీ కెమెరాల ద్వారా దోషులను శిక్షించి నిర్దోషులను రక్షించవచ్చునన్నారు. నేరం జరిగిన గంటల వ్యవధిలోనే నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ముఖ్య భూమిక పోషిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, సూర్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బొర్ర.జైపాల్ రెడ్డి, తంగేళ్ల సంజీవరెడ్డి, గంట శ్రీనివాస్ రెడ్డి, మద్ది రాజేందర్ రెడ్డి, చెరుకు శంకరయ్య, అంతటి స్వామి గౌడ్, ఏనుగు నరసింహారెడ్డి, మా రెడ్డి చంద్రారెడ్డి, తాళ్లపల్లి విజయ్ కుమార్, బారాస డివిజన్ అధ్యక్షులు చిన్న గౌని శ్రీధర్ గౌడ్, గుడాల మల్లేష్, భాస్కర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్పొరేటర్ పవన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా బిజెపి ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సామ రంగారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పవన్ కుమార్ రాజకీయాలలో ఎంతో ఎదిగి మంచి పదవులు రావాలని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు పవన్ కుమార్ ఇంటి వద్ద అంగరంగ వైభవంగా జరిపించారు ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు అభిమానులు నడుమ భారీ కేక్ కట్ చేశారు ఇందులో భాగంగా బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వగ్గుల సుందర్ నారాయణ జన్మదిన వేడుకల్లో పాల్గొని కార్పొరేటర్ పవన్ కుమార్ కు శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకుడు పవన్ కుమార్ కొత్తపేట డివిజన్ అభివృద్ధి ప్రదాత అన్నారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించి రాజకీయ రంగంలో ఉన్నత పదవులు పొంది ప్రజాసేవకు అంకితం కావాలి అని అన్నారు.

# నాణ్యమైన సన్న బియ్యం పేదలు సద్వినియోగం చేసుకోవాలి..!

**- మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్**



నందిగామ, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి):

పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందచేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ అన్నారు. బుధవారం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక నుండి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్, మంకల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, వీరేంధర్ గౌడ్, పసుల బుచ్చయ్య, సాములయ్య, శ్రీనివాస్, వెంకట్ చారి, రాజశేఖర్, భాస్కర్, యాదయ్య, నరేష్, గిరి, రవి, నరసింహ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.